జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 04 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 209 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## విండోస్ 10కు కాలం చెల్లినట్లే..

**14నుంచి అందుబాటులోకి విండోస్ 11 వర్షన్**

**కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదు**

న్యూఢిల్లీ,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది.

మిగతా1 2లో..

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో మిన్నంటిన నిరసనలు

**ప్రత్యేక దేశం కోసం ప్రజల డిమాండ్**

**8మందితో కమిటీ వేసిన పాక్ ప్రభుత్వం**

న్యూఢిల్లీ,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): పాక్ ఆక్రమిత కశ్మీర్ తీవ్ర ఉద్రిక్తతలతో అల్లకల్లోలంగా మారింది. లోయంతా ప్రత్యేక దేశం డిమాండ్లు పెల్లుబికుతున్నాయి. పరిస్థితి

మిగతా 2లో..

# రక్షణశాఖ భూములు అప్పగించండి

## హైదరాబాద్ అభివృద్ధికి అవే కీలకం

## కంటోన్మెంట్ బకాయిలు కూడా చెల్లించండి

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు పొన్నం వినతి



హైదరాబాద్,అక్టోబర్3(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు. హైదరాబాద్‌కు వచ్చిన రాజ్‌నాథ్‌కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు. అదే సమయంలో వినతి పత్రాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు. జంట నగరాల్లో ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రక్షణ శాఖ భూములు ఎంతో ఉపయోగపడతాయని, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద వచ్చే దాదాపు రూ.వెయ్యి కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని రక్షణమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ బకాయిలను సకాలంలో విడుదల చేయడం వల్ల రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం,

మిగతా 2లో..

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

**పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు**

**యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్**




వాషింగ్టన్,అక్టోబర్2(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం

మిగతా 12లో..

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

- భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్
- అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు



మాస్కో,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్

మిగతా 12లో..

## కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

**స్వాగతం పలికిన నేతలు.. జమ్మి పూజలో పాల్గొన్న సీఎం**




నాగర్ కర్నూల్,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

మిగతా 2లో..

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

- నివాళి అర్పించిన గవర్నర్, సీఎం తదితరులు
- దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి
- కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద

మిగతా 2లో..

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

**ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా**

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

మిగతా 12లో..



# అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

## ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన



**అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్**

**కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు**

**ఎక్కడో ఏదో జరిగిందని.. ఇక్కడా జరుగుతుందటే పొరపాటు**

**భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య**

**దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన**

**అలయ్ బలయ్ తెలంగాణ ఆత్మ: బండారు దత్తాత్రేయ**

**అలయ్ బలయ్‌కు ప్రముఖుల రాక**

న్యూఢిల్లీ,అక్టోబర్3(ప్రజాజ్యోతి): హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

మిగతా 2లో..

## ఇక వెంటనే చెక్ క్లియరెన్స్

**ఆర్‌బీఐ సూచనలతో బ్యాంకుల అమలు**

**నేటి నుంచే అమల్లోకి కొత్త విధానం**

ముంబై,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): చెక్కు వినియోగదారుకలు ఆర్‌బిఐ శుభవార్త చెప్పింది. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులొచ్చాయి. ఈ క్రమంలో చెక్‌ల క్లియరెన్స్‌ను కూడా గంటల్లో పరిష్కరించే వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. శనివారం నుంచి ఇక చెక్ క్లియరెన్సులు వెంటలనే అమలవుతాయి. ఏదైనా

మిగతా 12లో..

## యంగ్ ఇండియా స్కూల్‌లో అడ్మిషన్లు

**1నుంచి 6 వతరగతి వరకు ప్రారంభం**

హైదరాబాద్,అక్టోబర్3(ప్రజాజ్యోతి): నగరంలోని ప్రముఖ విద్యాసంస్థలలో ఒకటైన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రస్తుతం 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభించినట్టు ప్రకటించింది. మంచిరేవులలో ఇటీవలే సిఎం రేవంత్ దీనిని ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తును బహుముఖంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్ విద్యా

మిగతా 12లో..

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

## జీఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం

## కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పులికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదేశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబం, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవతా వాద విలువలకు అద్దంపడుతుంది. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతున్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారాలను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ ప్రాణగీతం.తల్లి భారతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు.

స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై



అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్ఏగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## కెనడాలో భారతీయ సినిమాల నిలిపివేత

టోరంటో,అక్టోబర్ 3(ప్రజాజ్యోతి): వరుస దాడులు జరుగుతోన్న నేపథ్యంలో కెనడాలోని ఓ థియేటర్‌లో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేశారు. భారతీయ సినిమాలు ప్రదర్శితమవుతోన్న సమయంలోనే ఈ దాడులు జరుగుతున్నాయని అందుకే వాటి ప్రదర్శనను రద్దు చేస్తున్నామని థియేటర్ యాజమాన్యం తెలిపింది. కెనడాలోని ఓక్‌విల్లే ప్రాంతంలో ఫిల్మ్.కా థియేటర్‌లో వారం రోజుల వ్యవధిలోనే రెండుసార్లు దాడులు జరిగాయి. దీంతో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేసింది. ఆ సినిమాల్లో 'కాంతార చాప్టర్ 1', 'ఓజీ' కూడా ఉండడంతో వాటిని కూడా ప్రదర్శించడం లేదని యాజమాన్యం తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 25న మొదటిసారి దాడి జరిగింది. ఇద్దరు అనుమానితులు హాలుకు నిప్పు అంటించే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే మంటలను ఆర్పారు. దీంతో పెద్దగా నష్టం జరగకపోవడంఓ ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా అక్టోబర్ 2న మరో దాడి జరిగింది. తెల్లవారుజాము ప్రాంతంలో ఒక అనుమానితుడు థియేటర్ ప్రవేశద్వారం వద్ద కాల్పులు జరిపాడు. దీంతో యాజమాన్యం సినిమాలను నిలిపివేసింది. ఈ దాడుల వెనక ఖలిస్థానీ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు థియేటర్ యాజమాన్యం అనుమానిస్తోంది. అయితే పోలీసులు మాత్రం ఈ విషయాన్ని నిర్ధరించలేదు. కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదులు (ఐరజ్జీ÷తిబబిజీనితి ఉసనీబూబ) వాంకోవర్‌లోని భారత్ (ఎనిటతిజీ) కాన్సులేట్‌ను సీజ్ చేస్తామంటూ ఇటీవల బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే.

## రక్షణశాఖ భూములు అప్పగించండి

మొదటిపేజీ తరువాయి..

అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని పొన్నం వివరించారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి



కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్న మంత్రి పొన్నం.. ఈ భూములను అప్పగించే పక్రియను వేగవంతం చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందించిన వినతి పత్రంలో పొన్నం అభ్యర్థించారు. మంత్రి పొన్నం తన లేఖలో రక్షణ శాఖ భూములను ప్రజా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించేందుకు కేంద్రం సానుకూలంగా ముందుకు రావడంపై ధన్యవాదాలు తెలిపారు. భూమి అప్పగింపు పక్రియను వేగవంతం చేయాలని కోరారు. నగరాభివృద్ధి, పౌర సౌకర్యాల కోసం జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులకు ఈ భూమార్పిడి అత్యవసరమని గుర్తు చేశారు. అదే విధంగా, గత కొంతకాలంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ రక్షణ మంత్రిని అభ్యర్థించారు. హైదరాబాద్ అభివృద్ధి దిశలో రక్షణ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం తనకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు.

## కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు.



అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిప్లలెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిప్లలెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

## విండోస్ 10కు కాలం చెల్లినట్లే..

మొదటిపేజీ తరువాయి..

అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మెక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్స్టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో మిన్నంటిన నిరసనలు

మొదటిపేజీ తరువాయి..

తీవ్రతను గుర్తించిన పాకిస్తాన్ ప్రభుత్వం హుటాహుటీన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 8 మంది సభ్యులతో కమిటీని ముజఫరాబాద్‌కు పంపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చర్చల మార్గమే మంచిదని షెహబాజ్ ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. బృందంలో అహసన్ ఇక్బాల్, అమిర్ ముఖ్తార్, రాజా పర్వేజ్ అష్రఫ్‌లు కీలక సభ్యులుగా ఉన్నారు. పాక్ పాలిత కశ్మీర్లో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని షరీఫ్, పారదర్శక పరిశోధనకు ఆదేశించారు. ఈ అల్లర్లు ఆర్థిక అసంతృప్తి, రాజకీయ అణచివేతలకు వ్యతిరేకంగా ఈ స్థితికి చేరాయని ప్రధాని నమ్ముతున్నట్టు తెలుస్తోంది. ఇలా ఉండగా, పాక్ దళాలతో జరిగిన తాజా ఘర్షణల్లో ఇప్పటి వరకూ 10 మందికి పైగా స్థానిక ప్రజలు మరణించారు. డజన్ల కొద్దీ జనం తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే నిన్న ముజఫరాబాద్‌లో సివిల్ సొసైటీ అలయన్స్‌తో ప్రభుత్వ బృందం ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. శుక్రవారం కూడా చర్చలు కొనసాగుతున్నాయి.

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

మొదటిపేజీ తరువాయి..



వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యానాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ



ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యానాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్' ప్రారంభమైంది. ఏటా దసరా మర్నాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, భాజపా ఎంపీ లక్ష్మణ్, ప్రముఖ సినీనటులు నాగార్జున, బ్రహ్మానందం, ఎమ్మెల్యే సుజనాచౌదరి, సీపీఐ నేత నారాయణ, తెజస నేత ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, కల్వకుంట్ల కవిత తదితరులు హాజరయ్యారు. దత్తాత్రేయ వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ మొదలైంది. ఎంతో ఉత్సాహంగా సాగింది. తెలంగాణ వంటలను ఆహుతులకు రుచి చూపించారు. అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరాతోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## ఘనంగా దసరా వేడుకలు



**జన్నారం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం రోజున దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పండగ సందర్భంగా సమీపంలోని ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాల్లో, కేటాయించిన ప్రదేశాల్లో జమ్మి చెట్టు వద్ద పండితులు షమీ పూజ నిర్వహించారు. మండలంలోని పొనకల్ గ్రామంలో గ్రామ చివరన ఏర్పాటు చేసిన షమీ వృక్షం వద్ద వేద పండితుడు గుండి సత్తయ్య శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బంగారం(జమ్మి ఆకులు) ఒకరికొకరు ఇచ్చుకొని అలయ్ బలయ్ చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## జన్నారం అటవీ శాఖ ఇంచార్జ్ ఎఫ్.ఆర్.ఓగా మమత



**జన్నారం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** కవ్వాల్ టైగర్ జోన్‌లోని జన్నారం అటవీశాఖ ఇంచార్జ్ ఎఫ్.ఆర్.ఓగా కే.మమత గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు జన్నారం ఇన్చార్జి ఎఫ్ఆర్ఓగా తాళ్లపేట రేంజ్ ఆఫీసర్ సుష్మా రావు విధులు నిర్వర్తించేవారు. ఆమె స్థానంలో ల్యాండ్ సర్వేయర్‌లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించిన మమత ను జన్నారం ఇంచార్జ్ ఎఫ్.ఆర్.ఓ గా ఎఫ్.డి.ఓ రామ్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన్యప్రాణులను అడవుల సంరక్షణమన అందరి బాధ్యత అని అన్నారు.

## నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల ప్రతిభ





**జన్నారం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని నటరాజ కళా క్షేత్రం విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి నిరూపించారు. ఈ కళాక్షేత్రానికి చెందిన విద్యార్థులు సహస్ర గౌడ్, వర్షిణి, మోక్షిత్‌లు ఈ టీవీలో ప్రసారమయ్యే ప్రతిష్టాత్మకమైన డి 20 రియాల్టీ డాన్స్ షోలో ఎంపికై అద్భుతమైన నృత్య ప్రదర్శన అందించారు.వారి ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించడమే కాకుండా న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందాయి. చిన్న వయసులోనే పెద్ద వేదికపై నిలబడి తమ ప్రతిభను చాటుకోవడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ నర్మద గౌడ్ మాట్లాడుతూ – "మా విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నారు. జన్నారం నుంచి దేశస్థాయిలో తమ ప్రతిభ చాటుకోవడం గర్వకారణం. భవిష్యత్తులో మరింత ఉన్నత వేదికలపై నిలబడతారని నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు. విద్యార్థుల విజయంపై స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

## పొనకల్ పట్టణ వడ్డెర కమిటీ ఎన్నిక

**జన్నారం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొనకల్ వడ్డెర నూతన కమిటీని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పొనకల్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా కుంట మహేష్, ఉపాధ్యక్షుడిగా బొంతల రాజు, కార్యదర్శిగా దారంగుల మల్లయ్య లను పునకల్ వడ్డెర కులస్తులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సాదీ ఎల్లయ్య, బొంతల గోపి, సూర చిన్నులు, కుంట సాలయ్య, కుంట శ్రీనివాస్, కుంట గోపి, రామచంద్రం, భూమయ్య, రమేష్ లను ఎన్నుకున్నారు.

## ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ



**ఖానాపూర్ అక్టోబర్ 3(ప్రజాజ్యోతి) :** విజయదశమి నవరాత్రుల్లో దేవిని పూజించే ఉత్సవాల్లో భాగంగా ప్రతిఏట నిర్వహించే ఆయుధ పూజ ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి ఆధ్వర్యంలో గురువారం సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వార్డులు ఆయుధ పూజలు నిర్వహించారు శక్తికి ప్రతిరూపంగా కొలిచే ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా వస్తుందని ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్ తెలిపారు న్యాయ పరిరక్షణలో దుష్ట శిక్షణ శిష్ట రక్షణ నినాదంతో పనిచేస్తున్న వృత్తి పోలీసుల దని శక్తిగా కొలవబడే ఆయుధాల్ని దైవ స్వరూపాలుగా తలచి పూజిస్తున్నట్లు వేద పండితులు నరసింహామూర్తి వివరించారు ఈ కార్యక్రమాల్లో సిఐ,ఎస్ఐ దంపతులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో తిరునక్షత్ర పూజలు



**ఖానాపూర్ అక్టోబర్ 3(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని శ్రీ గోదాశ్రీకృష్ణ మందిరంలో గురువారం శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అవతరించిన రోజు (పుట్టిన రోజు) శ్రావణ నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వర్దిపర్తి వెంకటరమణ చార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య అభిషేక, అర్చనలు, విశేష పూజలు, అష్టోత్తరపూజలు చేశారు. ఆలయం గోవిందా భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ





- విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ
- కమీషనరేట్‌లో ఆయుధ, వాహన పూజలు

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని, విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కోరారు. కమీషనరేట్‌లో ఆయుధ, వాహన పూజలను నిర్వహించారు .విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని కోరుతూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో పోలీస్ కమీషనర్ ఆయుధ పూజ, వాహన పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి , శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం, రామగుండం పోలీస్ కమిషనరేట్ స్థాయి మరింత పెరిగేలా పని చేయాలన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్,ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, సిసి హరీష్, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మంచిర్యాల, 3, అక్టోబరు,(ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో శుక్రవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా నాయకులు, మండల అధ్యక్షులతో ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు .అనంతరం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు తీసుకవచ్చిన 42 శాతం రిజర్వేషన్లు ను బీజేపీ పార్టీ స్వాగతిస్తుందని కానీ, కాంగ్రెస్ పార్టీ దగ్గరి వ్యక్తులు కోర్ట్ లో కేసులు వేసి ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు నిర్వహించే లాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేయకుండా, రైతు భరోసా అందించకుండా, యూరియాను సకాలంలో అందించకుండా రైతులను మోసం చేసిందన్నారు. పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు 2500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అదే విధంగా గత బిఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి గ్రామాల అభివృద్ధి చేయకుండా వదిలేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఆ పార్టీకి లేదని అన్నారు. మరొక వైపు నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్ని స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ పార్టీకి ఓటు వేసేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన విధంగానే ఎన్నికల నిర్వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో కొయ్యల ఎమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పులగం తిరుపతి, మంత్రి రామయ్య, బెడద సురేష్ నాగేశ్వర్ రావు, శైలేందర్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.


## దసరా పండుగ నాడు సింగరేణి బొగ్గు పెన్షన్ దారులు పస్తులున్నారు

**కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ**



**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి బొగ్గు పెన్షన్ దారుల దాదాపు 80 వేల కుటుంబాలు దసరా పండుగ రోజున పస్తులున్నారని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . ఈ మేరకు సిఎంపిఎఫ్ మరియు వివిధ బ్యాంకు అధికారుల పై చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కి శుక్రవారం బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు .సింగరేణి బొగ్గు పెన్షన్ దారుల 80 వేల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యంగా కోల్ బెల్ట్ ఏరియాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఘనంగా సంబురంగా మహిళలు జరుపుకునే సద్దుల బతుకమ్మ అలాగే విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు జరుపుకునే దసరా పండుగ రోజులలో సెలవులు లేని 30,సెప్టెంబర్, మరియు 1,అక్టోబర్ రోజులలో బ్యాంకు లకు సెలవులు లేని రోజులలో సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల 80 వేల మందికి వారి వారి వివిధ బ్యాంకు ఖాతాలలో ప్రతి నెల ఇచ్చే కోల్ మైన్స్ పెన్షన్ జమ చేయక పోవడం మూలాన పండుగలను కుటుంబ సభ్యులతో సంతోషంగా , సంబరంగా జరుపుకోలేక పస్తులు ఉన్నారని అన్నారు . వెంటనే న్యాయ విచారణ జరిపించి అధికారుల పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్య వైఖరి అవలంబించకుండా చేసి ప్రతి నెల 1 న బ్యాంకు ఖాతాలలో పెన్షన్ జమ అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు . అదేవిధంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇచ్చే ఆసరా పెన్షన్ల మాదిరిగా , బొగ్గు పెన్షన్ దారులకు ఉచితంగా పెన్షన్లు ఇవ్వడం లేదనే విషయాన్ని తమరికి తెలియజేస్తున్నమని , 35 నుంచి 40 సంవత్సరాలు మృత్యు గృహాలాంటి బొగ్గు గనుల్లో ఉద్యోగులు విధులు నిర్వహించే రోజులలో ఉద్యోగికి వచ్చే వేతనం లో నుండి కొంత మొత్తం సిఎంపిఎఫ్ ట్రస్ట్ కు జమ చేసిన దానికే ప్రస్తుతం సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వడ్డీ తో కలిపి పెన్షన్ చెల్లిస్తున్నారన్నారు . విశ్రాంత పెన్షన్ దారులకు ఉచితంగా పెన్షన్ ఇవ్వడం లేదనే విషయన్ని కూడా తమరికి తెలియజేసుకుంటున్నామని, సింగరేణి వ్యాప్తంగా 350 నుండి 1000 లోపు పెన్షన్ పొందే విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు వేలాది మంది ఉన్నారనే విషయాన్ని ఈ లేఖ ద్వారా తమరికి మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు . చివరిగా గత 26 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోక అతి తక్కువ పెన్షన్ పొందుతున్న విశ్రాంత బొగ్గు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను పెద్ద మనసుతో ఆకలింపు చేసుకొని కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదలకు బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులుగా తెలంగాణా ముద్దు బిడ్డగా కృషి చేయగలరని కోరుతున్నామన్నారు. అదే విధంగా అధికారులకు మాదిరిగానే సి పిఆర్ఎస్ఎస్ పథకం ద్వారా 25 లక్షల వరకు బొగ్గు పెన్షన్ దారులకు కూడా వైద్య సౌకర్యాలు అందించాలని , అధికారులకు మాదిరిగానే 2017 జనవరి నుండి పెరిగిన గ్రాడ్యూటీ బొగ్గు పెన్షన్ దారులకు అమలు చేయాలని కేంద్ర మంత్రిని లేఖలో కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు రామస్వామి, ఏ రాజేశం, లక్ష్మణ్, చంద్రయ్య, రెడ్డన్న, యాదవ్, లక్ష్మీనారాయణ, గ్యాని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఊపందుకున్న ఎన్నికల కాక






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి) :** గాలం ఎలా గాడిలో ఎలా పెట్టాలి మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ తెలపడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది . ఎన్నికల బరిలో దిగాలన్న ఆశావాహులు మెల్లగా పావులను కదలపడం ప్రారంభించారు.గ్రామంలోని కుల పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ఎత్తుగడలను వేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులను సంప్రదిస్తూ వారి ఆశీస్సులను పొందడానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. పార్టీల అండ దొరికితే సదరు పార్టీ ఓటు బ్యాంకు గెలుపుకు సునాయాసమవుతుందని ఆశిస్తున్నారు. ఆయా గ్రామాల్లో పెద్దల యువ నాయకుల అండదండలను పొందడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఎవరు తమ పక్షాన నిలుస్తారు ఎవరు గోడమీద పిల్లిలా ఉన్నారన్న సమీక్షలను తమ నమ్మకస్తులతో చర్చిస్తున్నారు. ఏకపక్షంగా ఎంతమంది మద్దతు లభించవచ్చు ఎంత మందిని ప్రలోభాలతో తమ వైపు తమ వైపుకు తిప్పుకోవచ్చు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా మహిళా ఓటర్లను ఎలా ఆకట్టుకోవాలో పక్కా సమాలోచన చేస్తున్నారు. ఓటరు జాబితాలను తీసుకొని కచ్చితంగా తమ వారెందరు ఇంకా ఎంతమంది మద్దతును కూడా కట్టుకుంటే విజయాన్ని సాధించవచ్చని పరిశీలిస్తున్నారు. ఏ కుల సంఘానికి ఏ ఎరవేయాలని తమ సన్నిహితులతో మాట్లాడుతున్నారు . కులాల వారీగా ఓటర్ల సంఖ్య ఆధారంగా వారి మర్మం తెలుసుకోని ఎలా మాయ చేయాలో విశ్లేషిస్తున్నారు.గతంలో ఎన్నికల ప్రలోభాలు ఎమేరకు ఫలించాయి, ప్రస్తుతం ఏ గారడి పని చేస్తుందని మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో దసరా నుంచే దావత్ ల దందా ప్రారంభించారు.

**ఆత్మీయ పలకరింపు షురూ ..** గ్రామాల్లో వున్నట్టుండి ఆత్మీయ పలకరింపులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పెద్దమ్మ, బాపు ఎలావున్నావు మందు గోళీలు తింటున్నావ, ఫించను వస్తుందా అని పలకరిస్తున్న కొందరితో పెద్దమనుషులు తబ్బి ఉబ్బి పోతూ విస్మయపడుతున్నారు. అసలు ఓటు కోసమే ఒలకబోస్తున్న ఈ ప్రేమ అని తెలియని పెద్దమనుషులు.

**యువతకు గాలం..** ప్రస్తుతం ఎన్నికల్లో గ్రామ పెద్దమనుషుల కన్నా యువతీ యువకులే ప్రధాన భూమిక అవుతున్నారు. బరిలో దిగే అభ్యర్థులు యువకులను మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారి అంతరంగాన్ని తెలుసుకోవడానికి సన్నిహితులతో మంతనాలు చేస్తున్నారు. ఏదారిలో వెళితే తమ దరికి చేరుతారని రాజకీయ ఎత్తుగడలను రచిస్తున్నారు. ఎన్నికల వాతావరణంలో పల్లె రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

## అహింసే ఆయుధం... అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం

- పోలీస్ కమీషనర్అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,
- కమిషనరేట్‌లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** అహింసే ఆయుధం... అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం అని పోలీస్ కమీషనర్అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్. అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపి గ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్ ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే లౌకిక దేశం భారతదేశం

- ఆర్ఎస్ఎస్ వక్త నర శివకుమార్
- అట్టహాసంగా రావణ దహన కార్యక్రమం
- సంప్రదాయ సిద్ధంగా పాల్గొన్న శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ అక్టోబర్ 3(ప్రజాజ్యోతి) :** ప్రపంచంలోనే లౌకిక దేశంగా అన్ని కులా మతాలను గౌరవించి భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం నిలిచిందని ఆర్ఎస్ఎస్ వక్త నర్రా శివకుమార్ అన్నారు విజయదశమి సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో రామ్ లీలా మైదానంలో రాహన దహన కార్యక్రమం జరిగింది స్థానిక హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చి రావణ దహనం( పది తలల రావణాసురుని దిష్టిబొమ్మ దగ్ధం) కార్యక్రమాన్ని అట్టహాసంగా వీక్షించారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కార్యదర్శి శెట్టి శ్యామ్మోహన్రావు హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు వీడిసి అధ్యక్షులు బిసి రాజన్న తో పాటు వక్తగా నర్రా శివకుమార్ పాల్గొనగా విశిష్ట అతిథిగా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సాంప్రదాయ సిద్ధంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా వక్త హిందూ మతం ఎవరిని కించపరచదని క్రైస్తవ, ముస్లింలను సైతం ప్రేమిస్తుంది తప్ప దూషించదని ఒకవేళ ఆ మతాలు హిందూ మతాన్ని హేళనగా చేస్తే సహించకుండా ఎదురు దాడి చేస్తుందని హెచ్చరించారు పుట్టలను చెట్లను బండ్లను రాళ్లను ప్రకృతిని ప్రేమించి దైవంగా ఆరాధించే మతమే హిందూ మతం అని పేర్కొన్నారు 33 కోట్ల దేవతలను కొలిచే దిశలో క్రైస్తవ ఏసుక్రీస్తు మహమ్మదీయ అల్లాను పూజించే సానుకూలత కలిగిన మతం హిందూ మతం దని దీన్ని ఆహ్వానించి హిందూ దేవతలను పూజించే దమ్ము క్రైస్తవ మహమ్మదీయ మతాల కుందా అనిసవాల్ విసిరారు ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలతో పాటు దసరా నవరాత్రుల్లో దుర్గ నిమజ్జనాన్ని శాంతియుతంగా చేసుకొని సహకరించిన ఆయా విగ్నేశ్వర దుర్గామాత మండపాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి ఏటా జరిగే రాంలీలా ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వినాయక ఉత్సవాల్లో నైపుణ్యాన్ని శాంతి భద్రతల్ని పాటించిన ఆయా మండపాలకు ప్రోత్సాహక బహుమతులను హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అతిథులు ఎమ్మెల్యే బొజ్జోపటేల్ చేతుల మీదుగా అందించారు

**సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడాలి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ :** విజయదశమి నవరాత్రుల్లో ప్రతి సంవత్సరం జరిపే రావణ దిష్టి బొమ్మ దగ్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులుబొజ్జు పటేల్ మాట్లాడుతూ సనాతన సాంస్కృతిక సాంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందూ పై ఉందని పర మతాలను గౌరవిస్తూనే మన మతాల సిద్ధాంతాలను అవగతం చేసుకొని ఒడిదడుగులు లేకుండా నిలబడ లనీ అన్నారు విజయదశమి నవరాత్రుల్లో తొమ్మిది రకాలుగా లక్ష్మీ దేవతలను కొలిచి పూజించే ఆనవాయితని చెడుపై విజయాన్ని సాధించేదే విజయదశమని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శాంతి సౌభాగ్యాలతో గ్రామాలు పాడిపంటలతో వెలసిల్లాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతలుగా చింతామణి శ్రీనివాస కృష్ణ మంత్రరాజ్యం శామాకృష్ణ ప్రసాద్ పాల్గొనగా ఉత్సవ సమితి సభ్యులు తుమ్మనపల్లి లక్ష్మణ్ సింగ్ ప్రవీణ్ ఎడ్ల రాజేశ్వర్ తోట హనుమంతు లతోపాటు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు పడాల ప్రభాకర్ మహాజన్ జితేందర్ పడాల రాజశేఖర్ శ్రవణ్ ప్రణయ్ ఉన్నారు. హట్టాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తోట సత్యం అంకం రాజేందర్ రాజుర సత్యం దొనికని దయానంద్ నిమ్మల రమేష్ కావలి శ్రీనివాస్ మధిర సత్యనారాయణ బాల సంకుల రాజేందర్ కరిపె శ్రీనివాస్ గుగ్గిల రాజేందర్ ద్యావతి రాజేశ్వర్ జన్నారం శంకర్ కిషోర్ నాయక్ తోపాటు అధిక సంఖ్యలో ఖానాపూర్ పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించారు



## కన్నుల పండగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

– ఆలయ ప్రాంగణంలో జమ్మిచెట్టు వద్ద షమీ పూజ కార్యక్రమం





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో వెలిసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి 60వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అర్చకులు స్వామివారికి తెల్లవారుజామున పంచామృతభిషేకంతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోస్చరణలతో కలియుగ దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వందలాది భక్తుల మధ్య రమనీయంగా కొనసాగింది. కళ్యాణోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీనివాసుడు పెళ్లి కుమారుడై పురవీధుల గుండా ఊరేగుతూ ఆలయం కు చేరుకున్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు స్వాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి చిన్న రథోత్సవాన్ని మహిళల కోలాటం మధ్య భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ ఆలయం చెట్టు రథాన్ని లాగారు. అనంతరం విజయదశమిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో షమీ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు షమీ పూజ కార్యక్రమంలో పాల్గొని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న వందలాది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మంత్రి ఆధ్వర్యంలో కనివిని ఎరగని రీతిలో విజయదశమి వేడుకలు

– రామ్ లీలా మైదానంలో రావణాసురుడి దహనం







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మఖ్తల్ పట్టణంలోని శ్రీ నల్లజానమ్మ దేవాలయం మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాంలీలా మైదానం వరకు పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది. ఈ శోభాయాత్రలో మహారాష్ట్ర బ్యాండ్, అమ్మవారి కాళికాదేవి మరియు వివిధ వేషధారణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం రాంలీలా మైదానంలో మంత్రి వాకిటి శ్రీహరి నిప్పు అంటించి రావణాసురుని దహనం చేశారు. ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేలాదిమంది భక్తులతో రామ్ లీలా మైదానం కిటకిటలాడింది. భక్తుల జై శ్రీరామ్ నామస్మరణలతో మఖ్తల్ పట్టణం మారుమోగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విజయదశమి వేడుకలు మునుపెన్నడూ లేనివిధంగా సరికొత్తదనంతో అత్యంత వైభవంగా నిర్వహిండం చాల సంతోషకరంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి వేడుకలు ఇంకా సరికొత్తగా నిర్వహిస్తామని మఖ్తల్ శ్రీ పడమటి ఆంజనేయస్వామి దీవెనలతో ఇటీవల చేపట్టిన కోనేరు పనులు మఖ్తల్ జాతర వరకు పూర్తి చేసి ఆలయ అర్చకుడితో పాటు వచ్చిన ప్రతి భక్తుడు కోనేటిలో స్నానం చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని మఖ్తల్ జాతర కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఇలాంటి వేడుకల్లో పాల్గొన వారందరికీ ధన్యవాదాలని ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న అందరికీ కూడా మంత్రి వాకిటి శ్రీహరి అభినందనలు తెలిపారు. రామ్ లీలా మైదానంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో అఖిలపక్ష నాయకులు, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, విజయదశమి కి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రోనిపల్లిలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు





**ధన్వాడ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల పరిధిలో ని మంత్రోనిపల్లి గ్రామం లో గురువారం రాత్రి దేవి నవరాత్రులను ఘనంగా భక్తి శ్రద్ధల తో అట పాట లతో అంగా రంగా వైభవం గా జరుపుకున్నారు ఈ మహోత్సవ కార్యక్రమం లో అమ్మవారి చీరలను వేలం పాట పాడటం జరిగింది మొదటి అవతారం చీర జి రాజు ఐదు వేలకు రెండో అవతారం చీర కే మొగులయ్య మూడు వేలకు మూడో అవతారం చీర నాల్గవ అవతారం చీర సి రవి ఆరు వేలకు ఐదో అవతారం ఛీరాని సి రాజు ఆరు వేలకు ఆరో అవతారం చీర జె చెన్నాయా మూడు వేలకు ఏడో అవతారం చీరని ఎస్ ఆంజనేయులు రెండు వేయిల ఐదు వందలకు ఎనిమిది అవతారం చీరా పెట రాములమ్మ మూడు వేల ఐదు వందలకు తొమిదవ అవతారం చీర ను టేకులపల్లి రమేష్ మూడు వేలకు అలాగే శ్రీచక్రమ్ ఇరవై వేలకు పదో అవతారం చీర ను కొల్లూర్ కావేరి మూడు వేలకు పదకొండవ చిరాను ఎస్ తిమయ్య అలాగే పచ్చి టెంకాయ పదహారు వందలకు వేలం పాటలో గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్నారులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జనసేన పార్టీ నేత




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అద్వర్యంలో పట్టణ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వర ఆలయ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి డాక్టర్ మణికంఠ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించి జనసైనికులు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ మన జాతిపిత మన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు చేశారు ఉప్పు సత్యాగ్రహం చంపారన్ క్విట్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉద్యమాలు శాంతి తోనే చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకరావడంలో ఆయన పాత్ర ఎంతో ఉంది సత్యం – అహింసా –శాంతి అనే నినాదం తో ముందుకు వెళ్లి భారతీయులందరినీ ఏకతాటి పైకి తెచ్చి ఉద్యమాన్ని ముందు ఉండి నడిపి బ్రిటిష్ వాళ్లను పారద్రోలి భారతదేశానికి స్వాతంత్ర్య సమరయోధులతో పాటు కలిసి స్వాతంత్ర్యం సంపాదించారు అలాంటి గొప్ప వ్యక్తి జన్మదినాన్ని మనమందరం పండగల జరుపుకోవాలని అందరికీ జనసేన తరపున దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు రామన్ గౌడ్ గౌడి బాల్ రెడ్డి శివప్రసాద్ భీమేష్ ఆంజనేయులు కృప సాగర్ శివ మరియు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ 100 శతజయంతి వేడుకలు






**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 3.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శత జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది గ్రామంలోని దాదాపు 90 మంది స్వయం సేవకులు పూర్తి గణేవేష్ ధరించి గ్రామంలోని వీధుల గుండా పత సంచలన్ రూట్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం విజయదశమి ఉత్సవంలో ముఖ్య వక్త గా విచ్చేసిన మాలేల లక్ష్మీకాంత్ రెడ్డి విభాగ్ ధర్మ జాగరణ ప్రముక్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఈ విజయదశమీ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఏకైక దేశభక్తి గల సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ అన్నారు. ఈ వంద సంవత్సరాల కాలంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అంచలంచలుగా ఎదుగుతూ శాఖ వ్యక్తి నిర్మాణం క్రమశిక్షణ సేవాభావం అనుశాసనం హిందువుల సంఘటనని ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నదని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ కు అనేక సందర్భాల్లో ఆటుపోట్లు ఎన్నో కష్టాలు ఎదురైనప్పటికీ పెను తుఫానుకు ఎదురుడి నిలబడిన చెట్టు లాగా ఈ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెడ్డిపల్లి గ్రామంలో గనవేశ దారన చేసిన స్వయంసేవకులను అభినందించడం జరిగింది అదేవిధంగా గ్రామంలో 1968వ సంవత్సరంలో ప్రారంభమైన శాఖ నేటికీ కొనసాగుతూ గ్రామంలో చాలా మంది స్వయంసేవకులు వివిధ రంగాల్లో పనిచేస్తూ సమాజం కొరకు పనిచేస్తున్న వారిని కొనియాడారు విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయం అని దుర్గామాత తొమ్మిది రోజులపాటు మహిశాసురుడు అనేటటువంటి రాక్షసులతో యుద్ధం చేసి తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి మహిషాసురుడు అనే రాక్షసుడిని చంపిన తర్వాత 10వ రోజు చేసుకున్న పండుగ విజయదశమిగా అభివర్ణించారు విజయదశమిగా జరుపుకుంటున్నామని తెలియజేశారు అదేవిధంగా ఆర్ఎస్ఎస్ ద్వారా సమాజంలో పంచ పరివర్తన%శీ% రావాలని సామాజిక సమరసత పర్యావరణం కుటుంబ ప్రబోధన్ పౌర విధులు స్వదేశీ ఈ ఐదు విషయాలను ప్రతి ఒక్కరు పాటించి సమాజ వికాసం కొరకు పని చేయాలని చెప్పి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజుల వెంకట నాగేంద్ర ప్రసాద్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ స్వయం ప్రకాష్ గాజుల గోపాల్ పల్లె జనార్దన్ శ్రీనివాసులు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున విజయదశమి ఉత్సవ%శీ% లో పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీని ఆదర్శంగా
## తీసుకుందాం.. ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. గురువారము మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ వివరానికి ఎమ్మెల్యే పూలమాలసీ ఘనంగా నివాళు లర్పించారు. ఆయన నేర్పిన బాటలో ప్రతి ఒక్కరు కూడా ముందుకు నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కూడా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల బి ఆర్ఎస్ నాయకులు కూడా మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమనేసి ఘనంగా నివాళు లర్పించారు. మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అమ్మవారి ఊరేగింపు..



**దేవరకద్ర,సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి సందర్భంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారికి వివిధ అవతారంలో పూజా కార్యక్రమం చేశారు. శుక్రవారం అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంతో నిర్వహించారు. అమ్మవారిని ట్రాక్టర్ పై కూర్చోబెట్టి పుర వీధుల గుండా భజన కీర్తనలతో ఉత్సాహ కమిటీ సభ్యులు అమ్మవారిని ఊరేగింపు నిర్వహించారు. తదుపరి అమ్మవారిని కోయిల్ సాగర్ ప్రాజెక్టులోనిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, తిప్పారెడ్డి, భవాని సింగ్, వెంకటేష్,బు డ్డ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా దసరా వేడుకలు





**దేవరకద్ర సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో దసరా వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శమీ వృక్షానికి అర్చకులు రామాచారి, ప్రాణేష్ చారి, నరసింహారావు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఒకరికొకరు జమ్మి వృక్షాన్ని తీసుకొని పంచిపెట్టుకొని జై శ్రీరామ్ అంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదుపరి రాంలీల మైదానంలో రావణాసురుని లంక దానంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రదీప్ గౌడ్,సుధాకర్ రెడ్డి, భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి, తిప్పారెడ్డి, కె.వి రాజు, నరేందర్ రెడ్డి, కేజీ ఒక మూర, నరసింహారెడ్డి, ప్రభాకర్, ప్రతాపులు, కన్నయ్య, దేవన్న సాగర్, నరేష్, కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

### కల్వరాల గ్రామంలో దుర్గా మాత అమ్మవారిని
## దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణా రావు



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గురువారం రాత్రి దసరా పండుగ మరియు నవరాత్రుల పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వరాల గ్రామ ప్రజలు ఎల్లవేళల అమ్మ వారి ఆశీస్సులతో సురక్షితంగా ఉండాలని వారు అన్నారు.అనంతరం దుర్గా మాత కమిటీ సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావుని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దుర్గా మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



**ఆత్మకూరు, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్లో శ్రీ వేణు గోపాల స్వామిభజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా పూర్తయ్యాయి. శుక్రవారం దుర్గామాత శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. మహిళలు కోలాటాలు నృత్యాలతో అమ్మవారిని కీర్తించారు. భక్తులు అమ్మవారికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

## ఎక్సల్ బండి పై గుడుంబా తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్



**ఆత్మకూరు, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** ఎక్సెల్ బండి పై గుడుంబా ప్యాకెట్ లను తరలిస్తున్న ఇద్దరిని ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆత్మకూరు శివారులో జాతీయ రహదారిపై గల రాజ రాజేశ్వరి హోటల్ వద్ద పోలీస్ కానిస్టేబుల్స్ జె శ్రీనివాస్, కే శ్రీనివాస్, పి స్వాతి పెట్రోలింగ్ నిమిత్తం నీరుకుళ్ళ వైపు వెళుతుండగా ఎక్సల్ బండి పై వెళుతున్న ఒక మగ మనిషి, ఒక ఆడ మనిషి బండి వదిలి పెట్టి పారిపోతుండగా అనుమానం వచ్చి పట్టుకున్నారు. బండి పై గల సంచిలో వెతుకగా గుడుంబా పాకెట్లు కనిపించాయి. విచారించగా.. నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మూడు శారధ, హలావత్ తిరుపతి గా గుర్తించారు. శారద గత కొన్ని రోజులుగా గుడుంబా అమ్ముకోవడానికి హలావత్ తిరుపతిని, అతని బండి నడపడానికి కొంత డబ్బులు ఇస్తానని చెప్పి అట్టిగుడుంబా ప్యాకెట్లను ఒక సంచిలో పెట్టుకొని అట్టి బండిపై వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వెంటనే పంచుల సమక్షం లో అట్టి గుడుంబా ప్యాకెట్లను పరిశీలించగా అవి మొత్తం 21 ప్యాకెట్లుగా ఉండి ఒక్కొక్క ప్యాకెట్ లో 2 లీటర్ల చొప్పున మొత్తం 42 లీటర్ల గుడుంబా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సంతోష్ తెలిపారు.

## యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రావణ వధ



**రాయపర్తి అక్టోబర్ 3 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం.దసరా పండుగ ఉత్సవాలలో భాగంగా యువశక్తి యూత్ క్లబ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయ పర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి స్థానిక నాయకులు, యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## విశ్వనాథ కాలనీలో ఘనంగా విజయదశమి వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి) :** నగరంలోని 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాంగణంలో అభయాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో విజయదశమి (దసరా) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి కోటయ్య శర్మ సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ నిర్వహించి దాని ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.అదేవిధంగా లక్ష్మీదేవి గణపతి యూత్ ఆధ్వర్యంలో రావణాసుర ప్రతిమను ఏర్పాటుచేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు సిద్ధం నరేష్, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, రుక్మాచారి, వాసుదేవ్, రవికుమార్, కాలనీ పెద్దలు బిల్లా ప్రభాకర్, పాలకొండ సురేష్, కత్తి ఎల్లా గౌడ్, వలపదాస్ కృష్ణ, జగన్నాథం, దేవేందర్, శ్రీనివాస్, సుభాష్, మండల పరుషరాములు, తాళ్లపెల్లి అర్జున్ గౌడ్, శేర్ల అనిల్ కుమార్, మండల నరసింహ, గోపి, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన ఘనత భారత్ దే

### ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్







**ఆత్మకూరు, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన ఘనత భారత్ దే నని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సరస్వతి సంస్కార కేంద్రంలో గురువారం ఆత్మకూరు ఉప మండల విజయదశమి ఉత్సవం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కాచం రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ హెడ్గేవార్ శతాబ్దం క్రితం మహారాష్ట్రలోని నాగపూర్లో స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. హిందూ సంఘటితం కోసం ఏర్పడ్డ సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశభక్తి కలిగి ఉండి ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి సేవ చేసే తత్వాన్ని కలిగి ఉంటారని అన్నారు.

కుల మతాలకు అతీతంగా నేడు ఆర్ఎస్ఎస్ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది శాఖలు ఏర్పడి పనిచేస్తుందని అన్నారు. దేశంలో సంభవించిన అనేక ప్రమాదకరమైన సంఘటనల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సేవలు అందించాలని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పంచ పరివర్తన సూత్రాలను పాటించాలని కోరారు. ప్రతి ఆర్ఎస్ఎస్ కార్యకర్త సామాజిక సమరసత కలిగి ఉండాలని, స్వదేశీ సూత్రాన్ని పాటించాలని, చట్టబద్ధమైన పౌర విధులను పాటించాలని, భారత కుటుంబ విలువలను కాపాడుతూ పెంపొందించాలని అలాగే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యసాధనకు కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని ఆకాంక్షించారు.

భారతీయ సంస్కృతిని పరిరక్షిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉందని ఈ సంస్కృతి పాశ్చాత్య దేశాలలో కనిపించదని అన్నారు. భారత్ విశ్వగురు సాధనలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త ఉప్పుల రవికుమార్, ఖండ కార్యవాహ కందగట్ల విజయకుమార్, జిల్లా సహకార్యవాహ ఉప్పునూతుల శంకర్, జిల్లా సంపర్క ప్రముఖ్ ఆర్ ఎల్ కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అక్కంపేట గ్రామంలో జరిగిన ఉప మండల విజయదశమి ఉత్సవంలో జిల్లా ప్రచార కడమంచి విఘ్నేష్, డాక్టర్ వాసరి నవీన్ కుమార్, జిల్లా ప్రచార ప్రముఖ్ ఇందూరి అంశాల్ తదితరులు పాల్గొన్నారు.

# దామెర మండలంలో ఘనంగా దసరా వేడుకలు

- పలు గ్రామాల్లో సంప్రదాయాలు పాటించలేదంటూ ఆరోపణలు
- పలు గ్రామాల్లో తోపులాటలు - ప్రశాంతంగా దసరా వేడుకలు



**దామెర, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో బొడ్రాయి వద్ద సోరకాయలు బలి ఇవ్వగా సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా బొడ్రాయి చుట్టు, అలాగే జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసి, దసరా వేడుకలు జరిపారు. గ్రామ పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో దసరా నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తూ ఏర్పాటు చేశారు. పసరగొండ గ్రామంలో గతంలో ఉన్న సంప్రదాయాలను కొందరు వ్యక్తులు కావాలనే ఉద్దేశ పూర్వకంగా మార్పులు తీసుకొచ్చి గ్రామంలో చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కంకణాలు కట్టి బొట్టు పెట్టే సంప్రదాయాన్ని పాటించలేదని వారు ఆరోపించారు. దామెర మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో చిన్న పాటి తోపులాటలు మినహాయించి పోలీస్ వారి బందోబస్తూ మధ్య ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు జరిగాయి.

## తరిగొప్పుల మండల కేంద్రంలో ఘనంగా దసరా ఉత్సవాలు



**తరిగొప్పులు, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** తరిగొప్పుల మండల కేంద్రంలో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, జమ్మి పూజలు జరిపి భక్తులు దేవతలను దర్శించుకున్నారు. పల్లెటూరంతా పండుగ వాతావరణం నెలకొని, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అక్కరాజుపల్లి గ్రామంలో కూడా దసరా పండుగ వైభవంగా జరిగింది. పండుగ రోజు పాలపిట్ట దర్శనమివ్వడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, దానిని శుభసూచకంగా భావించారు. గ్రామంలో సాంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడంతో పండుగ శోభ మరింత పెరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని, ఈ పండుగ అందరికీ స్ఫూర్తినిచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో యూత్ మాజి అధ్యక్షుడు అంకం రాజు, రెయిన్బో యూత్ అధ్యక్షుడు బొగం అనూప్, ఉపాధ్యక్షులు మంచినీళ్ల రాజ్ కుమార్ మంచినీళ్ల హరి ప్రసాద్, మాజి సర్పంచ్ వీరేందర్ రామరాజు కిష్టయ్య సుధాకర్ వీరన్న గొలుసుల రాజు జొన్నగోని నర్సిహులు సురేష్ రాకేష్ కర్ణాకర్ తదితరులు, యూనిక్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు





### మాజీ మంత్రి ఎర్రబెల్లి

**హసన్ పర్తి, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపర్యటన సందర్భంగా మాట్లాడుతూ... "మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు ఒక్కటిని కూడా నెరవేర్చలేదు. ప్రజలకు వాగ్దానాలు చేసి ఇప్పుడు గుమ్మాలు తట్టి ఓట్లు అడుగుతున్నారు" అన్నారు. ప్రజలు మోసపూరిత వాగ్దానాలకు బలికాకుండా, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, వారికి "బాకీ కార్డులు" చూపించి... "మీ హామీలు ఏమయ్యాయి?" అని ప్రశ్నించాలన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఆయన బాకీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హసన్ పర్తి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీకుమార్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడు భీష్మారెడ్డినీ పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి అక్టోబర్ 3 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని సన్నూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కొండూరు భీష్మారెడ్డి అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుం దోగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలను అడిగిన వైద్యం చేయించుకోవడానికి సూచించారూ. ఈ కార్యక్రమంల ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా దసరా పండుగ వేడుకలు

- రావణాసుర వద కార్యక్రమం
- చెడుపై మంచి సాధించిన విజయం
- మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి





**రాయపర్తి అక్టోబర్ 3 ప్రజాజ్యోతి :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ నిర్వహిస్తామని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు గ్రామంలో దసరా పండుగ ఉత్సవాలలో ఆయన పాల్గొని రావణాసుర వదా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రావణ దహనంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. వరంగల్ జిల్లారాయపర్తి మండలం,కొత్తూరు గ్రామంలో విజయదశమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి,గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలల్లో గ్రామస్తులతో కలిసి,జమ్మి పూజలో పాల్గొని,రావణ దహన కార్యక్రమాన్నితిలకించి,నియోజకవర్గ ప్రజలందరికీశుభాకాంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటామని,ఈ దసరా అన్నివేళలో అందరిలో స్ఫూర్తినింపాలని ఆకాంక్షిస్తూనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు క%ళి%దికట్ల యాకయ్య,మరియు గ్రామస్తులు,మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన
- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, అక్టోబర్ 3 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామంలో శుక్రవారం మండల పార్టీ చేరికల కమిటీ కన్వినర్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన బాలగోని శ్రీనివాస్ ( మాజీ వార్డ్ మెంబర్) బాలగోని రాజేష్, బాలగోని యాకలక్ష్మి, బొల్లెపల్లి యాదగిరి ( మాజీ వార్డ్ మెంబర్), బొల్లెపల్లి నాగరాజు, కొండ యాకయ్య, కొండ శోభ, బొల్లెపల్లి పద్మ ఈ బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ బాలగొని రాజమ్మ-కుమార స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజి రెడ్డి ముఖ్య నాయకులు రెంటాల రాజురెడ్డి, సుదం కిషన్, సరికొండ యకూబ్ రెడ్డి, కోల యాకయ్య, పూలుగు మధుకర్ రెడ్డి, బాలగోని బిక్షపతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకునిపై ప్రజల విశ్వాసం

- ప్రజాధరణలో మొదటి స్థానంలో ఆ నాయకుని పేరు
- పార్టీ ఏ సీటు కేటాయించినా దుస్కపోనున్న కట్కం అశోక్?



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో క్రియ శీలకంగా తనకంటూ ప్రజాధరణ పొందిన నాయకునిగా పార్టీలో ఇప్పటి వరకు కల్మషం లేని వ్యక్తిగా ప్రజాధర్లలో తనకంటూ స్థానాన్ని సాధించుకున్న బెగులూర్ గ్రామానికి చెందిన కట్కం అశోక్ ప్రజల మన్నలు పొందే విధంగా ఉన్నాయని అదే కాకుండా మహాదేవపూర్ ఎంపీపీ, జెడ్పిటిసి, బీసీ రిజర్వుడు కావడంతో తన భవిష్యత్ ను పరీక్షించుకునే సమయం ఆసన్నం అయిందని తను ఇప్పటికే ప్రజల నాయకుడిగా మన్ననలు పొంది ముందుకు సాగుతున్న ఆ యువ నాయకుడి పేరు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో మరింతగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో తనకున్న అభిమానులను కలుపుకొని పోయే విధంగా ముందుకు సాగుతున్న ఆ నాయకుడు ప్రజల ఆదరణ పొందే విధంగా అదే రీతిలో దూసుకుపోవడం అంతట తన పేరే వినిపించడంతో పార్టీ తనకు ఏ స్థానాన్ని కేటాయించిన తన గెలుపుకు మరి ఎవరు అడ్డు లేరన్న విధంగా క్రియాశీలకంగా పావులు కలుపుతున్నారని గుసగుసలు పార్టీని నమ్ముకుని కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆ నాయకుడికి పార్టీ పెద్దలు అండదండలు ఉంటాయని ప్రజల్లో వినిపిస్తున్న వినికిడి ఏదేమైనాప్పటికీ మండల కేంద్రంలో కల్మషం లేకుండా అందరితో కలవల్పుగా సౌమ్యుడు గా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు కటకం అశోక్ కు ప్రజల అండదండలు ఉంటాయనేది వస్తావ పరిస్థితులు ఇకపోతే వారం రోజుల్లో పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకొనే వరకు వేచి చూడాల్సిందే.

## రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతి

**తుంగతుర్తి, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి):**
తాము ప్రయాణం చేస్తున్న బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడడంతో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బండ రామారం స్టేజ్ వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది.



బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన వేముల దేవయ్య మంగమ్మ దంపతులకు చెందిన ఇద్దరు కుమారులు వేముల నాగరాజు( 26) గత డిసెంబర్ లో పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికై హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నాడు. రెండవ కుమారుడు వేముల కార్తీక్ (24) డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో దసరా పండుగ రోజున వండిన వంటకాలను తుంగతుర్తి మండల కేంద్రంలోని తన అమ్మమ్మ అయిన కత్తుల ఎల్లమ్మకు ఇచ్చి తిరుగు ప్రయాణంలో వస్తుండగా బండ రామారం స్టేజి వద్ద బైకు అదుపుతప్పి కింద పడడంతో కార్తీక్ అక్కడికక్కడే చనిపోగా నాగరాజు కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతిచెందిన సోదరులకు ఇంకా వివాహం కాలేదు. ఉద్యోగం రావడంతో ఆ ఇంట్లో సంతోషాలు వ్యక్తం కాగా ఉద్యోగం వచ్చి సంవత్సరం గడవక ముందే నాగరాజు మృతి చెందడం తమ్ముడు కార్తీక్ కూడా మృత్యువాత పడటం పట్ల అందరినీ కలిచి వేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**అనంతగిరి,అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:**
అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించడం



జరిగింది ఈ సంధర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాయిలసింగవరం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ వెంపటి వెంకటేశ్వరరావు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. నేటి యువత జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ నీటిసంఘం అధ్యక్షులు బుర్రా చిన వెంకన్న, కొల్లు సుబ్బారావు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గద్దె రామారావు,మండల పార్టీ కోశాధికారి ఆకారపు నరేందర్, ఆకారపు ముత్తయ్య, మేళ్ళచెర్వు వెంకటయ్య, కంటు చిన నాగేశ్వరరావు, గుండ్లపల్లి వెంకన్న,మేళ్ళచెర్వు చినబిక్షం, నేరెళ్ళ సైదులు,మన్నెం లింగయ్య, బుర్రా సతీష్, బొడ్డుపల్లి జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండలో ఘనంగా విజయదశమి వేడుకలు

**వలిగొండ అక్టోబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో విజయదశమి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.విజయదశమి సందర్భంగా గ్రామ ప్రజలంతా ఒక చోటికి చేరి మత్స్యగిరి గుట్ట ప్రధాన పురోహితులు పోగులకొండ జయరామశాస్త్రి తో జాతీయ జెండాను ఎగరవేయాలని నిర్ణయించడంతో పంతులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జమ్మిచెట్టు దగ్గరికి చేరుకొని శమీ పూజలు నిర్వహించి జమ్మి పంచుకొని ఒకరికొకరు అలాయి బలాయి తీసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి పండుగ వేడుకలు

**నాంపల్లి,అక్టోబర్,03(ప్రజా జ్యోతి):**
మండల వ్యాప్తంగా దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జమ్మి కి వెళ్ళే ముందు పలు దేవాలయాలలో కుల దేవతకు వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ప్రజలు కులమతాలకు,రాజకీయాలకు అతీతంగా అందరూ ఒకటిగా కలిసి డబ్బు సప్పులతో ఊరు చివరన ఉన్న జమ్మి చెట్టు దగ్గరకు వెళ్లారు. జమ్మి చెట్టుకు శమీ పూజ చేసి, ప్రజలు కాగితం పై "శమీ శమయతే పాపం" అని రాసి చెట్టుకు అంటించి జమ్మి ఆకులను తీసుకొని ఒకరికొకరు జమ్మి ఇచ్చి పుచ్చుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అందరూ అష్టైశ్వర్యాలతో కలకాలం నిండు నూరేళ్ల సుఖశాంతులతో ఉండాలని దసరా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, నాంపల్లి హనుమంత్, కోట రఘు నందన్, మాజీ వార్డు సభ్యులు ,పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల నడుమ సాయి బాబా గుడిలో ఘనంగా దసరా ఉత్సవాలు

### పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బాబా భక్తులు

**భువనగిరి,సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి)**
భువనగిరి పట్టణం లోని సాయి బాబా గుడి





వద్ద మరియు నల్లగొండ చౌరస్తా వద్ద సంతోషిమాత ఇతర చోట్ల దసరా పండుగ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఆలయం మొత్తం భక్తులతో కిటకిట లాడింది పల్లకిలో సాయి బాబా ను ఊరేగిస్తూ భక్తులు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.జమ్మి,ఆకును అందజేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.దసరా పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్



రెడ్డి ఆహ్వానించిన సిడబ్ల్యూసి చైర్మన్ బండారు జయశ్రీ,ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రావణుడి దహనం చేశారు.అనంతరం ప్రజలకు ఎమ్మెల్యే పండుగ శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పాలనలో సుబిక్షంగా ఉన్నారని,ఈ దసరా పండుగ ను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో సాయి బాబా,గుడిని భక్తుల కోరిక మేరకు అద్భుతంగా తీర్చి దిద్దుతా అని అన్నారు.ఈ పండుగ ఉత్సవాల్లో బండారు శ్రీనివాస్ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్ భువనగిరి పట్టణ ప్రజలు సాయి బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీ, శాస్త్రి ల జయంతి

**కోదాడ టౌన్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు పాల్గొన్న పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర కీలకమని అన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరి వరకు నడిచారని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నెని బాబు, గంధం యాదగిరి,బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, అలీ భాయ్, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా, సూర్యనారాయణ, పాండు, పుల్లయ్య, ప్రసాద్, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వాకిటి

**వలిగొండ అక్టోబర్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



విజయదశమి సందర్భంగా మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 10,016/-వేల రూపాయల విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గ్రామంలోని చావడి వద్ద విజయదశమి సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని కంకణ ధార గావించారు.గ్రామ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా యాదవ్,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మత్స్యగిరి గుట్ట మాజీ డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలిమినేటి సురేష్,మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కొడితాల కరుణాకర్ నాయకులు బండారు చిన్న నర్సింహారెడ్డి,దామెర అంజయ్య,వాకిటి పురుషోత్తం రెడ్డి,వాకిటి దీక్షిత్ రెడ్డి,వేముల ఎట్టయ్య,ఐలపాక స్వామి,పోలేపాక నర్సింహా,నల్ల నవీన్,రెబ్బస్ నరేష్,జినుకల మల్లేష్ యాదవ్,బుర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :**
రైతుల అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం,కంచెనపెల్లి, రెడ్లరేపాక గ్రామాలలోని సీజరువులు బునాదిగాని కాల్వ ద్వారా నిండిన చెరువులను ఆయన పరిశీలించి చెరువువద్ద నీటికి పూజలు చేసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల కళలు సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం సాగునీటి కాల్వలకు వందల కోట్ల నిధులు మంజూరు చేసి కాల్వ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. బునాదిగాని చెరువుతోపాటు గొలుసుకట్టు చెరువులు రెడ్లరేపాక కంచెనపెల్లి, టేకులసోమారం, రెడ్లరేపాక గ్రామాలకు కాల్వలద్వారా నీరు అందించి చెరువులు నింపి ఈ ప్రాంత రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమానాయక్, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, చేగూరి మల్లేశం, గుర్రం లక్మా రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, బత్తిని సహదేవ, నోముల మల్లేశం, యాదయ్య, తుమ్మల శ్రీనివాస్, మాద శంకర్, లింగ స్వామీ, పవన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉత్సాహానికి దోహదం చేస్తాయి

### - రాజన్న గూడెం మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య

**నిడమనూరు, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి):**
క్రీడలు మానసిక ఉత్సాహం దోహదం చేస్తాయని రాజన్న గూడెం మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య అన్నారు. విజయదశమి సందర్భంగా గురువారం నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో ఆటల పోటీలను రాజన్న గూడెం మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని క్రీడలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందని , స్నేహపూర్వక వాతావరణంలో



క్రీడలు నిర్వహించుకోవాలని తెలిపారు.అదేవిధంగా జూనియర్ యూత్ టీం( భజరంగ్ దల్ )మొదటి బహుమతి (1016), లక్ష్మీ దేవి టీం ద్వితీయ బహుమతి రూ.716 లు గెలుపోందారు., సీనియర్ టీం జై శివాజీ (మొదటి బహుమతి, 5,016) ,షంశుద్దీన్ రెండోవ బహుమతి (3,016)లు గెలుపోందారు.ఈకార్యక్రమంలో ఎంపేర్ల మండలి రవికుమార్ , సైదులు, కబడ్డీ జట్టు కెప్టెన్ సభ్యులు శివ తరుణ్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, కార్తీక్,ప్రవిణ్,సాదిత్, పవణ్,ముజాయిత్, రోహిత్, షంశుద్ధీన్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో వైభవంగా దసరా ఉత్సవాలు

**కోదాడ టౌన్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణంలో దసరా ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, నయా నగర్ అన్ని దేవాలయల్లో దసరా ఉత్సవాలు కమిటీ సభ్యులు వైభవోపేతంగా నిర్వహించారు. అన్ని ఆలయాలు,



సామూహిక స్థలాల్లో జమ్మి పూజా జరపగా ప్రజలు జమ్మి చెట్టు, పాలపిట్టను దర్శించుకొని తమ కోరికలు నెరవేరాలని ఈ ఏడాదంతా ప్రజలందరికీ మంచి జరగాలని పూజలు చేశారు. నయా నగర్ లో అమ్మవారిని పల్లకిపై ఊరేగిస్తూ పల్లకి సేవను ఘనంగా జరిపారు. జమ్మి ఆకును ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆత్మీయంగా అలింగనం తీసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**కోదాడ టౌన్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):**
మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,



జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దామోదర్ రెడ్డి మృతి పట్ల నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నెని బాబు, గంధం యాదగిరి,బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, అలీ భాయ్, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా, సూర్యనారాయణ, పాండు, పుల్లయ్య, ప్రసాద్, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి నిమజ్జనోత్సవం

**కోదాడ టౌన్,అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):**
దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కోదాడ





పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, నయా నగర్ పట్టణంలో అనేక చోట్ల కొలువుతీరిన అమ్మవారి విగ్రహాల ఊరేగింపు శుక్రవారం కనుల పండువగా సాగింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోలాటాలు ఆడారు. డప్పు వాయిద్యాల మధ్య పట్టణంలోని పలు వీధుల్లో అమ్మవారిని ఊరేగిస్తూ వీడ్కోలు పలికారు.

# రంగ రంగ వైభవంగా విజయ దశమి వేడుకలు



**ఆర్మూర్, అక్టోబర్ 2( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో విజయదశమి( దసరా) వేడుకలు ఘనంగా వైభవంగా జరిగాయి తొమ్మిది రోజులపాటు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గుడి పూజారులు (శావా) ను నిత్యము రాత్రి సమయంలో గ్రామ మంతట ఊరేగింపుగా తీశారు. శ్రీ వేణుగోపాల స్వామి మందిరం నుండి రోజు శావా బయలుదేరి గ్రామమంతా ఊరేగింపు చేసి తిరిగి స్వామివారి ఆలయంలోకి ప్రవేశిస్తుంది కులమత బేధాలు లేకుండా గ్రామ లోని ప్రజలందరూ, హారతులు ఇస్తూ ఆ దేవుడిని పూజించారు. చివరి రోజు జంబి కొట్టి గ్రామ ప్రజలందరూ( బంగారం) ఒకరికొకరు ఇచ్చుకొని అలై బలైగా అలింగణం చేసుకుంటూ ప్రేమతో దసరా పండుగను జరుపుకున్నారు. ఎంతో ఆనందంతో పెద్దలు యువకులు నాయకులు పాల్గొని పండగను విజయవంతం చేశారు. ఈ తొమ్మిది రోజుల శావా ఊరేగింపు కార్యక్రమాల అంతటిని గోవింద్ పెట్ గ్రామ పెద్దమనుషులు (విడిసి) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని గ్రామంలో ఎలాంటి అల్లర్లు కాకుండా గ్రామ ప్రజల సహకారంతో శాంతియుతంగా పండగను నిర్వహించడం జరిగిందని విడిసి సభ్యులు తెలిపారు.

# సిరికొండలో మూడు దేవి విగ్రహాల నిమజ్జనం



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 2 (ప్రజా జ్యోతి)** సిరికొండలో మూడు దేవి విగ్రహాల నిమజ్జనం. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గురువారం దుర్గామాత శోభాయాత్ర బ్రహ్మాండంగా నిర్వహించారు. అమ్మవారు పది రోజులు పూజలందుకొని, 11వ రోజు నిమజ్జనం చేసిన పెద్ద హనుమాన్ టెంపుల్, చిన్న హనుమాన్ టెంపుల్, కనగందుల వాడ 1 ఈ మూడు మండపాల నుండి దుర్గామాతలను శోభాయాత్ర నిర్వహించి బొడ్డుమామిడి చెరువులో నిమజ్జనం చేశారు. డీజే సౌండ్ లేకుండా దుర్గామాత మండప సభ్యులు బ్యాండ్ మేళాలతో ఆనందోత్సవాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. సభ్యులు మాట్లాడుతూ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదం ఆశీర్వాదాలు పొందుకున్నారని అన్నారు.

## గాంధీ జయంతిని ఘనంగా
# నిర్వహించిన సిరికొండ కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 2 (ప్రజా జ్యోతి)** గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించిన సిరికొండ కాంగ్రెస్ నాయకులునిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి విగ్రహానికి పూలమాలు లేచి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కొరకు ఉద్యమం చేసిన వారిలో ఎందరో ఉన్నారు కానీ మొదటి వ్యక్తి గాంధీ అందుకే బాపూజీ అని పిలుస్తారని అన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాకారం సంతోష్, సీనియర్ నాయకుడు దేగం సాయన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, మండల ఓబీసీ అధ్యక్షుడు గ్యామ శోభన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, ముదిరాజ్ మండల అధ్యక్షుడు కుందేళ్ళ శ్రీనివాస్, సిరికొండ వీడిసి కమిటీ చైర్మన్ ఇందూరు స్వామి, గంగారెడ్డి, లింబాద్రి, రాజలింగం, రాజేశ్వర్, లింబన్న, పారి పెల్లి రఘు, నక్క రాజేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శమీ వృక్ష పూజ చేసిన శ్రీకాంత్ పంతులు





**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 2 (ప్రజా జ్యోతి)** శమీ వృక్ష పూజ చేసిన శ్రీకాంత్ పంతులు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శమీ చెట్టుకు పూజ నిర్వహించిన శ్రీకాంత్ పంతులు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్రేతా యుగం, ద్వాపర యుగం, కలియుగంలో దసరా పండుగను ఆనవాయితీగా జరుపుకుంటున్నామని అన్నారు. కురుక్షేత్రంలో పాండవులు శమీ వృక్ష పూజ నిర్వహించి ఆయుధాలు చేత పట్టుకొని వెళ్ళితే విజయం సాధించారని అన్నారు. దీనినే దసరా విజయోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు ఒకరికొకరు జంబి అందించుకొని అలైబలై తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందూరు స్వామి, వైస్ చైర్మన్ ఎదురుగట్ల రామస్వామి, క్యాషియర్ సోప్పురి (మందుల) బాలయ్య, పిప్పెర సంజీవ్, చాకలి రమేష్, ఈర బాబులు, చెరుకుపల్లి భూమిరెడ్డి, అన్నేల దేవి (అద్దాల) రాజేశ్వర్, కుమ్మరి లచ్చన్న, అవధూత మోహన్, తాళ్ల (ఆదిత్య టైలర్) రాజా లింగం, కమ్మరి (డాక్టర్) లింబాద్రి, బోయిడి పురుషోత్తం, కాదాసి గంగవ్వ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**ఆర్మూర్, అక్టోబర్ 3( ప్రజాజ్యోతి)** ఆర్మూర్, సామ్రాట్ అశోకుడు బౌద్ధ సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని సుపరిపాలన సాగించారు. బుద్ధుడు అశోకుడికి నిజమైన మార్గదాత. ఆయన సూచించిన మార్గంలో అశోకుడు దేశ రైతులకు ఋణ మాఫీ చేశారు. వ్యవసాయ పరికరాలు ఇచ్చారు. చిరయి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఓడిపోయిన లక్ష ఖైదీలను విడుదల చేసి 2ఎకరాల భూమిని ఇచ్చారు. మానవులకు మరణ శిక్ష లేకుండా రద్దు చేశారు. ఇదే అష్టమి రోజున అశోకుడు "బౌద్ధ దీక్ష" తీసుకొని కత్తిని త్యజించారు. 30ఏళ్ళ పాటు యుద్ధం లేని పాలన ఈ భారత భూమిపై సాగింది. గెల్చిన సైన్యాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించిన ఘనత సామ్రాట్ అశోకుడి దేనంటూ వీటిని నేటి ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకొని ఆచరణలో పెట్టాలని ముంబై నుంచి విచ్చేసిన బహుజన మేధావి మూలనివాసి మాలజీ కోరారు. గురువారం ఆర్మూర్ హౌసింగ్ బోర్డు లోగల గౌతముడి విగ్రహం వద్ద పలు సంఘాలచే 2329వ అశోక విజయదశమి వేడుకల్ని అద్భుతంగా నిర్వహించారు. త్రిశరణం పంచశీలలు పాడుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆర్మూర్ అధ్యక్షులు, డైనమిక్ లీడర్ సయ్యద్ అవేజ్ సమస్త జిల్లా ప్రజలకు అశోక విజయదశమి శుభాకాంక్షలు తెల్పారు. అప్ ప్రధాన కార్యదర్శి ముక్తియార్ హుస్సేన్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ నసీం, యూత్ అధ్యక్షులు సాయితేజ రజక్, ఏ.వై.ఎస్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్పేట్ లింగం, అంగులి మాలజీ,బి. ప్రసాద్ మాదిగ, డి.ఎస్.ఎస్ అధ్యక్షులు ఎం.రాజారాం, జాంబవ చమార్, కాన్షీరామ్ మాలజీ, జర్నలిస్ట్ సామ్రాట్ అశోక్, మామిడి రాజు, గన్నారపు శంకర్ పాల్గొన్నారు.

# ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి

– ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్ అక్టోబర్ 3( ప్రజాజ్యోతి)** ఆర్మూర్, విజయదశమి సందర్భంగా శ్రీ మంగి రాములు మహారాజ్ 40వ సారి అనుష్ఠాన దీక్ష కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, తన సతీమణి పైడి రేవతి రెడ్డి, తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహారాజ్ ఉన్న ప్రాంతం చుట్ట పక్కల గ్రామాలు దైవ చింతన తో ఆహ్లాదంగా ఉంది అని దైవం అంటే కంటికి కనపడే తల్లితండ్రులును అని వారిని గౌరవిస్తే మోక్షం అని వారిని ప్రతి క్షణం మంచిగా చూసుకుంటే దేవుళ్ళను పూజించినట్లు ఎన్ని కోట్ల రూపాయలు దానం చేసిన వారిని గౌరవించక పోతే ఆ దానం వృథా అని మహారాజ్ లాంటి ఉన్న ఈ ప్రాంతం ఎంతో పుణ్యం చేసుకున్న ప్రాంతం అని భవిష్యత్ లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పటేల్ రాజు,కొండూరు రాజు, లక్కంపల్లి చిన్నయ్య , నర్సగౌడ్,నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు. సాయత్రం ఆర్మూర్ జాంబి హనుమాన్ ఆలయంలో పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

**అంకాపూర్‌లో అలయ్ భాలయ్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఆర్మూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన ఊరు లో అభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తా అని అన్ని పార్టీల వారితో బంధుత్వం స్నేహం ఉంది అని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ సోదరుడు తో సమానం అని మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి చిన్నప్పటి నుండి స్నేహితుడు అని మర చంద్ర మోహన్ తో బంధుత్వం ఉంది అని ఇలా ప్రతి ఒక్కరు కావలసిన వారు ఐక్యత తో గ్రామం అభివృద్ధి చెందుతుంది అని ఎమ్మెల్యే గా కాకుండా గ్రామ బిడ్డగా గర్వంగా చెప్పుకుంటారు అని ఊర్లో యువకులు లేక వెలబోతుంది అని ఈ ప్రాంతంలో బిజినెస్ లు చేయాలి విదేశాల్లో ఉంటూ ఇక్కడ కన్నవారి యోగక్షేమాలు పట్టించుకోవడం లేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడి,మరగంగారెడ్డి,చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రాష్ట విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాతల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు రైతులకు పార్టీ లేదు కేవలం కష్టం ఉంది అని దేశానికి వెన్నుముక రైతులు అని ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు.

## విజయదశమి
## శుభాకాంక్షలు తెలిపిన తాహెర్ బిన్ అందాన్



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తన స్వాగ్రామమైన నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, నిజామాబాద్ జిల్లా రైతులకు, రైతు కూలీలకు, ప్రజలకు, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద విజయం సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు. పత్రిక విలేకరులకు అన్ని చానల్ల యజమానులకు చానల్లో పనిచేస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దసరా పండగ
# ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి

– కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి



**ఆర్మూర్, అక్టోబర్3( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ దసరా పండగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ దసరా పండగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని ప్రతి ఒక్కరు. పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. హైదరాబాదులో ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి దసరా పండుగ జరుపుకున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో
## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

– జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 03. (ప్రజాజ్యోతి)** ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %–% "భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ త్యాగం అపారమైనది. ఆయన అహింస, సత్యం, సామరస్య తత్వాలు నేటి తరానికీ మార్గదర్శకాలు. మనమంతా గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజంలో శాంతి, ఐకమత్యం మరింత బలపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపీఎస్, ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాసరావు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ చేయడంతో
# పాటు రక్తదానం చేయడం అభినందనీయం

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 03. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బాణాల మహేందర్ రెడ్డి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్ గా 23 సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ డాక్టర్ బాలు తెలియజేశారు. దేశ రక్షణ కోసం ఒకవైపు విధులను నిర్వహిస్తూ,తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఐదవ సారి రక్తదానం చేసినందుకు బాణాల మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. దేశం కోసం పనిచేస్తూనే మానవత్వాన్ని చాటుతున్నడం అభినందనీయమని అన్నారు. కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల తరఫున అభినందనలు తెలియజేశారు.ం

# రాజంపేటలో 63 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ





**రాజంపేట అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** విజయదశమి పర్వదినం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో 63 అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. దాదాపు 50 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ఈ వేడుకలో గ్రామంలోని 16 కులాల పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "జై శ్రీరామ్", "వందేమాతరం", "భారత్ మాతాకీ జై" నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పరిసర గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున విచ్చేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కాసం రాంరెడ్డి, సాయిబాబా పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఏటా విజయదశమి సందర్భంగా ఏకతా చిహ్నంగా కొనసాగుతున్న ఈ సంప్రదాయానికి ప్రజల సహకారం అమూల్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట గ్రామంలోని అన్ని కుల సంఘాలకు కాసం రాంరెడ్డి, సాయిబాబా పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మా గాంధీ చూపిన అహింసా,
## శాంతి మార్గం ద్వారానే సమాజంలో ఉన్న సమస్యలు, అధిగమించొచ్చు

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 03. (ప్రజాజ్యోతి)** గురువారం మార్కెట్ యార్డ్ గంజిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ తహసిల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గుడిమేట్‌లో
# దుర్గామాత నిమజ్జనం శోభాయమానం



**గాంధారి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గుడిమేట్ గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత నిమజ్జన మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామమంతా పండుగ వాతావరణంతో మారుమ్రోగింది. మహిళలు ఏకరీతిగా సంప్రదాయ దుస్తులు ధరించి నృత్య ప్రదర్శనలు ఇవ్వగా, మంగళవాయిద్యాలు, భజనల శబ్దాలతో ఊరంతా ఉత్సాహభరితంగా మారింది. జయజయధ్వానాల నడుమ దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ రంజింపజేశారు.

## జహీరాబాద్ సిడిసి చైర్మన్‌గా మహ్మద్ అబ్దుల్ ముబీన్



**జహీరాబాద్, అక్టోబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )** మొగడంపల్లీ మండలం అసద్ గంజ్ గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్ ముబీన్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చక్కెర %ు% చెరుకు కమిషనర్ జహీరాబాద్ సిడిసి చైర్మన్ గా గోదావరి గంగా ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ షుగర్ కంపెనీ అనుసంధానంగా సిడిసి చైర్మన్ గా మహమ్మద్ అబ్దుల్ ముబీన్, డైరెక్టర్లుగా మల్లారెడ్డి, చందర్ నాయక్, వ్యంకటేష్ గోయల్, రవీంద్ర రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో సిడిసి చైర్మన్,డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥సిద్ధం. ఉజ్వల్ రెడ్డి ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహా రెడ్డి మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పరవశంతో గంగమ్మ ఒడికి దుర్గమ్మ





**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 3:** నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న దుర్గామాత శుక్రవారం ఉదయం నిమజ్జనానికి తరలింది. మండల కేంద్రమైన కొల్చారం తోపాటు అప్పాజీపల్లి, పోతంశెట్టిపల్లి, చిన్న ఘన్పూర్, రంగంపేట గ్రామాలలో ప్రతిష్టించిన దుర్గామాతలను మంట పాల నిర్వాహకులు ఆటపాటలతో, మహిళల కోలాటంతో రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన ట్రాక్టర్లపై ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ పాడి పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. దుర్గామాతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిమజ్జనంలో సంగమేశ్వర్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, రాజిరెడ్డి, చెన్నయ్య, చిన్న రాములు, రఘు,నాగేందర్, శివకుమార్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పాండ్ర వెంకటేశం, నర్సింలు, మధుసూదన్,ప్రశాంత్, సంతోష్ ,సంపత్ ,సత్యం ,భాస్కర్, భూపాల్ ,రాజేందర్ గౌడ్, కిరణ్ గౌడ్, సాయి కుమార్, భాస్కర్,అప్పాజీ పల్లి లో మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) , ధనరాజ్. యాదగిరి. నర్సింలు. శ్రీధర్, ప్రవీణ్, వేణు. శరత్. మహేష్. అశోక్. రాకేష్. రాజు. యాదగిరి, సురేష్. తిరుపతి తదితరులు ఉన్నారు.

## సేవతోనే సంతృప్తి

### 15 లక్షలతో మందపల్లి కమాన్ నిర్మాణం

### గ్రామానికి సేవలతో ఆదర్శంగా నిలుస్తున్న అయిలేని సరిత వెంకటేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి)** పుట్టిన ఊరికి సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని గ్రామానికి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను అందించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ప్రముఖ వ్యాపారవేత్త అయిలేని వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన ముఖ ద్వారం వద్ద 15 లక్షలతో నిర్మించిన కమాన్ ను గ్రామస్తులతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో ఒక గుర్తింపు తెచ్చుకొని ఏపీ ఎక్స్ ప్లోజెవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో చైర్మన్ గా కొనసాగుతూ గ్రామానికి సేవ చేయడం తనకెంతో సంతృప్తిగా ఉందని అన్నారు. భవిష్యత్తులో గ్రామంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా చేయుతనందిస్తానని తెలిపారు. గ్రామానికి సంబంధించిన పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు స్కూల్ బ్యాగ్ అందిస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థులకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామానికి అందిస్తున్న సేవలకు గ్రామ పెద్దలు కూడా అండగా నిలబడి సహాయ సహకారాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి ఆదర్శంగా బతికే విధంగా జీవించాలి

### – అడిషనల్ డీసీపీ కుశాల్కర్



**సిద్ధిపేట , అక్టోబర్ 03, (ప్రజాజ్యోతి) :** దేశ పౌరులు గాంధేయ మార్గంలో నడవాలని నలుగురికి ఆదర్శంగా బతికే విధంగా జీవించాలని అడిషనల్ డీసీపీ కుశాల్కర్ సూచించారు .జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్. కుశాల్కర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పార్చన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస, సత్యం, సహనం %–% ఇవే మహాత్ముని ఆయుధాలని, గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడిస్తేనే సమాజం శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్, కమిషనర్ కార్యాలయ సిబ్బంది, క్యూఆర్టీ టీమ్ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.

## మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో దసరా ఉత్సవాలు



**మర్కూక్ అక్టోబర్ 03(ప్రజాజ్యోతి )** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర రావు నివాసంలో దసరా పండుగ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎర్రవెల్లిలోని నివాసంలో గురువారం జరిగిన పూజా కార్యక్రమంలో కేసీఆర్ దంపతులు , బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు , కుటుంబ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ , కేటీఆర్ దుర్గా మాతకు పూజలు నిర్వహించారు. ఆయుధ పూజలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దుర్గా మాతను ప్రార్ధించారు. మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ కేసీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం





**రాయికోడ్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** మండలకేంద్రమైన రాయికోడ్ లో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇందూర్ ఆశ్రమ పీఠాధిపతి చెన్న మల్లిఖార్జున స్వామి,ముఖ్య వక్తగా విచ్చేసిన వడ్డేటి భూమేష్(మెదక్ విభాగ్ ప్రచారక్) భారతమాత,దుర్గాదేవి అమ్మవారు,ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్,గురూజీ చిత్రపటాలకు పూజాకార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి చెన్న మల్లిఖార్జున స్వామి మాట్లాడుతూ.. మన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని గుర్తుచేస్తూ మన దేశాన్ని,ధర్మాన్ని కాపాడాల్సి వచ్చినప్పుడు ముందు ఉండాలి అని పిలుపునిస్తూ అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ముఖ్య వక్త వడ్డేటి భూమేష్ మాట్లాడుతూ..రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను 1925 విజయదశమి పర్వదినాన డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ మహారాష్ట్రలోని నాగపూర్ లో కొద్దిమందితో స్థాపించి నేడు లక్షల మంది స్వయంసేవకులు హిందు ధర్మం కోసం పాటుపడుతూ,వరదలు వచ్చిన చోట మరియు ఆపద సమయాన స్వచ్ఛందంగా వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేస్తూన్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలిపారు,అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించడానికి గల కారణాలు స్థాపించిన తర్వాత ఎదురైన సవాళ్ళను సవివరంగా వివరిస్తూ, ప్రతిఒక్కరు కూడా పంచ పరివర్తన్(5 పనులను) చేయాలని వాటి గురించి వివరిస్తూ మొదటగా సమాజంలోని హిందువులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి మన ధర్మ సంరక్షణ కోసం పాటుపడేవిధంగా చైతన్యం నింపాలని,రెండుస్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని,మూడు కుటుంబ వ్యవస్థను విచిన్నం కాకుండా అందరూ ఉమ్మడి కుటుంబంగా వుండాలని,నాలుగవ పని పౌర హక్కులను అనగా రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని,ఐదవ పని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అలాగే పురుగు మందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని కాపాడాలని,ప్రకృతిని కాపాడేందుకు చెట్లను పెంచి వాటి పెరుగుదలకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పురవిధులగుండా స్వయంసేవకులు పథసంచలన్ నిర్వహించారు.

## గాంధీ జయంతి రోజు బెల్ట్ షాపుల జోరు

### – మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్ట్ షాపుల దందా – పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు





**నంగునూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** మండలంలో యదేచ్చగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి గల్లీకో బెల్ట్ షాపుల చొప్పున ఏర్పడడమే కాకుండా ఉదయం ఐదు గంటల నుండి విక్రయాలు కొనసాగుతుంటే పలు అనుమానాలకు తావిస్తున్నాయి అధికారుల అండదండలతోనే యదేచ్చగా నడుస్తున్నట్టుగా అనుమానాలు తావిస్తున్నాయి గ్రామాలలోమద్యం వాసన గుప్పెమంటుంది మండలంలో సుమారుగా 70 నుండి 80 వరకు బెల్ట్ షాప్ లు ఉన్నట్టుగా సమాచారం. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసులు కానీ పట్టించుకోవడం లేదు నంగునూరు మండలంలో మూడు వైన్స్ లు ఉండగా గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహకులు వైన్స్ లనుండే యదేచ్ఛగా మద్యం తీసుకు వెలుతూ గ్రామాల్లో ఉదయం 5 గంటల నుండి మద్యం విక్రయాలు సాగుతున్నాయి గురువారం నాడు గాంధీ జయంతి అయినప్పటికీ మండల పరిధిలోని రాంపూర్ క్రాసింగ్ వద్ద యదేచ్చగా సిద్దిపేట హనుమకొండ రోడ్డు పక్కన షెటర్లు లో యదేచ్చగా అమ్మకాలు కొనసాగుతుంటే ఇటు పోలీసులు కానీ ఎక్సైజ్ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు మండల వ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్ట్ షాపుల దందా కొనసాగుతుంది బీర్లపై క్వార్టర్ల పై 20 నుండి 40 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మద్యం ప్రియుల జేబులు కాళీ చేస్తున్నారు అయినప్పటికీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అడపాదడపా దాడులు కాకుండా గ్రామాల్లో సంపూర్ణ మద్య నిషేధ గ్రామాలుగా ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే మధ్యతరగతి కుటుంబాలు బాగుపడతాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

## ధర్మం గెలుస్తుంది

- దసరా ఇచ్చే జీవన పాఠం
- చెడు పై మంచి గెలుపు ప్రతీక
- సిద్దిపేట తెలంగాణకు దిక్సూచి
- ఉత్సాహంగా దసరా వేడుకలు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట , అక్టోబర్ 03, (ప్రజాజ్యోతి):** దసరా అంటేనే చెడు పై మంచి విజయమని , ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తుంది అనే శాశ్వత సత్యం మనందరికీ ఈ పండుగ గుర్తు చేస్తుందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రం రంగాధంపల్లి, రూరల్ పోలీస్ స్టేషన్ హనుమాన్ దేవాలయం, నర్సాపూర్ గ్రామం జమ్మి హనుమాన్ దేవాలయాల్లో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన రావణ దహన కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ఆహ్లాదాన్ని కలిగించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ వస్తుందా అన్న సందేహం ఉండేది, కానీ నేడు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. సిద్దిపేటే తెలంగాణకు దిక్సూచి అయిందని గర్వంగా పేర్కొన్నారు.సిద్దిపేటకు రైలు కలను నెరవేర్చాం, మెడికల్ కాలేజీని సాధించాం, కాళేశ్వరం %–% రంగనాయకసాగర్ వంటి ప్రాజెక్టులతో నిత్యం నిండు కుండల జలకళలు అందిస్తున్నామని వివరించారు.రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. పిల్లలకు చదువు తో పాటు సంప్రదాయాల ప్రాధాన్యం నేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని పిలుపునిచ్చారు.మన బతుకమ్మ మన దసరా మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పండుగలని, కుల మతాలకు అతీతంగా మనం పండగలు జరుపుకోవడం గొప్ప విశేషమన్నారు.బావి తరాలకు మనం ఇచ్చే గొప్ప సంపద మన సంస్కృతి, మన ఆచారాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని వర్గాలు అయోమయం ఎదుర్కొంటున్నాయని వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వెనుకబడ్డాయని ,ప్రజలందరికీ మళ్లీ మంచి రోజులు రావాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనే ఆకాంక్షతో దేవుణ్ణి ప్రార్థిస్తున్నాన్నారు. అనంతరం నర్సాపూర్ జమ్మి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన గంగా హారతి కార్యక్రమములో పాల్గొన్న హరీష్ రావు మాట్లాడుతూ కాశీ తీరం లో జరిగే గంగా హారతి సిద్దిపేటలో జరగడం ఎంతో ఆనందకరమని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభినందించారు. ఈ కార్యక్రమములో రంగదాంపల్లి కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి, మాజీ చైర్మన్ రాజనర్సు , నాయకులు పాలసాయిరాం, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేత

### – ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేసిన కుల సంఘాలు



**దుబ్బాక అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** ఈనెల 8 వ తేదీ నుండి 11వ తేదీ వరకు దుబ్బాక పట్టణంలో నాభిశీల (బొడ్రాయి) భూలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావాలని దుబ్బాక కుల సంఘాల నాయకులు శుక్రవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఇట్టి బృహత్తర కార్యక్రమానికి నన్ను దుబ్బాక గ్రామ కుల సంఘాలు ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈనెల 8 నుండి 11వ తేదీ వరకు జరిగే బొడ్రాయి మహోత్సవాలకు తప్పకుండా పాల్గొంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు రొట్టె రాజమౌళి పంతులు , గన్నె బుచ్చిరాజి రెడ్డి , పల్లె బోస్, వడ్లకొండ శ్రీధర్ , మల్లు గారి నరసింహారెడ్డి, అనంతుల శ్రీనివాస్ , బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ మాతను దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు



**మనోహరాబాద్, అక్టోబర్, 03 ( ప్రజా జ్యోతి)** మనోహరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ను శుక్రవారం,దర్శించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,,మనోహరాబాద్ పండితుడు రాము శర్మ.చే అర్చన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ రాధా మల్లేష్,రాష్ట్ర సర్పంచ్ ల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,నాయకులు పాగాలా అజయ్,కుమ్మరి నాగరాజు, సింగం శ్రీకాంత్, అరికల బాలకృష్ణ,దుర్గామాత దీక్ష తీసుకున్న మాతలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్మాయి గ్రామస్తులు ఆలయ పూజారికి స్కూటీని బహుకరించారు




**బషీరాబాద్ అక్టోబర్ 03 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన మున్నూరు కాపు కులస్తుల మేరకు తమ వంతు సాయం 30 సంవత్సరాల నుండి ఎలాంటి జీత బత్యాలు లేకుండా ఎక్మాయి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజారిగా పనిచేసిన ఉల్లాస్ రావు జోషికి గురువారం రోజు టీవీఎస్ స్కూటీని బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో ఆలయ పూజారి మాట్లాడుతూ నేను30 సంవత్సరాల నుండి ఎక్మాయి గ్రామంలో గుడి పూజారిగా సేవచేశాను. అది గమనించి మున్నూరు కాపు పెద్దలు గొప్ప మనసుతో ఇంత గ్రాండ్‌గా నాకు సన్మానించి బహుమతిగా స్కూటీ అందించినందుకు సంతోషంగా ఉంది ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఎక్మాయి గ్రామస్తులను మున్నూరు కాపు కులస్తులను విజయదశమి సందర్భంగా గ్రామస్తులందరికీ ఎప్పుడు విజయమే కలగాలని, ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్మాయి మున్నూరు కాపు కులస్తులు యువకులు,గ్రామపెద్దల, తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్ యాదవ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని విజయదశమి పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ బిజెపి నాయకులు డివిజన్ అద్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గుండె గణేష్ ముదిరాజ్, బిజెపి నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ను ఆయన నివాసం లో కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## కొమిరిశెట్టి సాయి బాబాకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో విజయదశమి సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ని మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు.


## నగరంలో నూతన శాఖను ప్రారంభించిన హెచ్‌ఎస్‌బీసీ



**హైదరాబాద్, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** హెచ్‌ఎస్‌బీసీ ఇండియా తన కొత్త కార్యాలయాన్ని హైదరాబాద్ హైటెక్ సిటీలో ప్రారంభించినట్లు హెచ్‌ఎస్‌బీసీ ఇండియా ఇంటర్నేషనల్ వెల్త్, ప్రీమియర్ బ్యాంకింగ్ విభాగాధిపతి సందీప్ బాత్రా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైటెక్ సిటీలో అంతర్జాతీయ బ్యాంకు ఉండాలన్న ఉద్దేశంతో రాజ్‌భవన్ రోడ్డులో ఉన్న శాఖను ఇక్కడ నెలకొల్పామని తెలిపారు. విభిన్న ఆర్థిక అవసరాలు తీర్చేందుకు, అత్యాధునిక బ్యాంకింగ్ అనుభవం కనిపించేలా ప్రీమియర్ లాంజ్ ను సెలబ్రిటీ ఇంటీరియర్ డిజైనర్ గౌరీఖాన్ రూపొందించినట్లు తెలిపారు. ప్రారంభ సందర్భంగా నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యక్రమంలో బాలీవుడ్ సెలబ్రిటీలు, పరిశ్రమ ప్రముఖులు, కస్టమర్లు, ఉద్యోగులు అందరినీ ఒకచోటకు చేర్చి వారికి మర్చిపోలేని అనుభవాలను అందిస్తామని చెప్పారు.

## స్వాతంత్రం సాధించడంలో మహాత్మా గాంధీ పాత్ర అపూర్వం

**– హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**కూకట్ పల్లి, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి) :** భారతదేశ స్వాతంత్రం సాధించడంలో మహా మహాత్మా గాంధీ పాత్ర చిరస్మరణీయమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీలో జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 156వ జయంతి సందర్భంగా నాయకులు, కాలనీ వాసులతో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ప్రథములని గుర్తు చేసుకుని ఘనంగా సంత్కరించి జోహార్లు అర్పించాం అని, యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో, గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంతారంలో ఘనంగా దసరా వేడుకలు

**- భక్తిశ్రద్ధలతో దుర్గ మాత విగ్రహ నిమజ్జనం**
**- వేలం పాటలో అమ్మవారి లడ్డు సొంతం చేసుకున్న మాజీ ఎంపిటిసి**





**తాండూరు అక్టోబర్ 3ప్రజాజ్యోతి :** తాండూరు మండలం అంతారం గ్రామంలో కుల మతాలకు అతీతంగా దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామ శివారు మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పా టు చేసిన శమి దేవత ప్రాంగణానికి భారీ ర్యాలీగా బయలుదేరారు. అక్కడ పూజారి ద్వారా ప్రత్యేక పూజలలో గ్రామానికి చెందిన పుల్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గత 11 రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి మహిళలు ఆటపాటలతో ఊరేగింపు నిర్వహిస్తు గ్రామ శివారులోని పెద్ద చెరువులో నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అంతకు ముందు స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద గల దుర్గ మాత మంటం వద్ద లడ్డు వేలం పాట నిర్వహించారు. ఇట్టి వేలం పాటలో దుర్గామాత లడ్డును స్థానిక మాజీ ఎంపీటీసీ శాంతయ్య సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు తనపై మెండుగా ఉండడంతోనే లడ్డును సొంతం చేసుకోగలిగానని చెప్పారు. అనంతరం గ్రామ ప్రజలకు, యువకులు, మహిళలకు దసరా పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వద్దె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములు, వెంకట్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు అంకిత్ అనురాగ్, మాజీ ఉప సర్పంచ్ జీవరత్నం, ప్రకాశం, నక్కల ప్రశాంత్, మాణిక్ రెడ్డి, బాబర్, రిజ్వాన్, యం విజేందర్, తదితరులు ఉన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి




**మోమిన్ పెట్ అక్టోబర్ 3 ప్రజాజ్యోతి :** ఈ దేవీ నవరాత్రులను పురస్కరించుకొని శుక్రవారం మోమిన్పేట్ మండల్ టేకులపల్లి గ్రామంలో దుర్గామాత శోభాయాత్ర కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఐక్యతతో ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రుల దుర్గామాతను నిలుపుకొని తొమ్మిది రోజులు పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి ఆలయ ప్రాంగణం దుర్గామాత నామస్మరణతో మారుమ్రోగింది పురోహితులు వేదమంత్రోచరణలతో అమ్మవారిని పూజించారు అమ్మవారి భక్తులు అనేకమంది అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం పోసి అమ్మవారి ఆశీస్సులు పొందారు అమ్మవారి శోభాయాత్రలో భాజా భజంకులతో భజనలు చేసుకుంటూ పోతురాజుల విన్యాసాలు నిర్వహిస్తూ అంగా రంగా వైభోగంగా అమ్మవారి శోభాయాత్రను నిర్వహించారు అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని పాడిపంటలు అష్టైశ్వర్యాలు ఆ గ్రామంలో తులతూగాలని అభివృద్ధితో ప్రజలందరూ ముందుకు రావాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రజలు కోరుకున్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా దసరా వేడుకలు




**- వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**
**- శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు**
**- రావణ దహనం: ఆకట్టుకున్న బాణసంచా**
**- భారీగా తరలివచ్చిన ప్రజలు**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి) :** విజయదశమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను కన్నేపల్లి రామచంద్ర మూర్తి గురువు ఆశీస్సులతో ముఖ్య అతిథులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంఐజిలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ విచ్చేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, రామాలయం ఆలయ కమిటీ సభ్యులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ కాలనీలో దసరా పర్వదినంను పురస్కరించుకొని జరిగిన రావణ దహనం కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. చెడు పై గెలిచే విజయానికి ప్రతీకగా రావణసుర దహణం జరుపుతారని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ మానవాళికి ఓ సందేశం అని.మీరు చేసే ప్రతి కార్యం ఆ దుర్గామాత ఆశీస్సులతో విజయం చేకూరాలని,సకల శుభాలు కలగాలని ,ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవా లని, అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని,చాలా పవి త్రమైన పండుగ అని, అందరికి విజయం కలగాలని కోరుకుంటు న్నానని, పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియ చేసారు. జమ్మి పూజ చేసిన తర్వాత, బంగారం (జమ్మి)ని పంచి దసరా శుభా కంక్షాలు తెలియచేసారు అదేవిధంగా ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవ త్సరం కూడా పండుగను ఘనంగా జరుపుకోవడం చాల సంతోషకరం అని, దుర్గామాత అనుగ్రహంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్ర ప్రజలంతా దుర్గామాత అనుగ్రహంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పీఏసీ చైర్మన్ గాంధీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆయా కాలనీల సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మారబోయిన రవి యాదవ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** దసరా పర్వదినం సందర్భంగా మస్జిద్ బండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు మారబోయిన రవి యాదవ్‌ని కలసి హృదయపూర్వకంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మారబోయిన రవి యాదవ్‌ని శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంపిణీ, అలై బలై చేయించి ఉత్సాహంగా దసరా ఉత్సవాన్ని జరుపుకున్నారు. వారి ఆదరణకు మారబోయిన రవి కృతజ్ఞతలు తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ... దసరా అనేది సాంఘిక ఐక్యత, ధర్మం మరియు శ్రద్ధకు కేంద్రమైన పండుగ. ప్రజల ఆశీర్వాదమే నా బలం. సంక్షేమ కార్యాలు, ప్రజాసేవ యువతకు అవకాశాల సృష్టిలో నేను నిరంతరం కృషి చేస్తాను. మీ మద్దతు, సహకారంతోనే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుచగలము.వారి ఆదరణకు మారబోయిన రవి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, వెంకట్ రెడ్డి,వెంకట చారి,గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, కొండకల్ శ్రినివాస్, జంగయ్య, నవీన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వెంకట్, సజుభాయ్, సైదులు,ఎల్ల స్వామి, శామప్ప, తదితరులు పాల్గొన్నారు..

## సీఎంను కలిసిన అంతారం యువకుడు అంకిత్ అనురాగ్

**-ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడికి అరుదైన అవకాశం**



తాండూరు అక్టోబర్ 3 ప్రజాజ్యోతి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన యువకుడు ఎన్ ఎస్ యు ఐ ప్రతినిధి అంకిత్ అనురాగ్ కలిసే అవకాశం లభించింది. శుక్రవారం రోజు ముఖ్యమంత్రి సొంత గ్రామం కొండాయపల్లి గ్రామానికి వచ్చిన సి యం ను కలిసేందుకు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు వెళ్లారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో తనకు ఈ అవకాశం వచ్చిందని అంకిత్ చెప్పారు. వేదిక పైకి వెళ్లిన అంతారం యువకుడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి ఆశీర్వదించినట్లు చెప్పారు. ప్రజా పాలన పేరుతో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రజానాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎన్ ఎస్ యు ఐ నాయకుడు అంకిత్ అనురాగ్ గుర్తు చేశారు. ఇంతటి గొప్ప అవకాశం తనకు లభించడంతో కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని మర్చిపోలేనని చెప్పారు. అలాగే పలువురు ప్రజాప్రతినిధులు వేదికపై ఉన్నట్లు చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఏయంసి వైస్ చైర్మన్ అయ్యూబ్



**పరిగి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** సీఎం రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో దసరా పండుగ సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ ప్రజలను కలవడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో పరిగి ఎమ్మెల్యే, డిసిసి అద్యక్షులు టి రామ్మోహన్ రెడ్డితో సహా పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్ మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు విజయ దశమి శుభాకాంక్షలు

**తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్**



**మోమిన్ పేట్ అక్టోబర్ 3 ప్రజాజ్యోతి :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు శ్రీనివాస్ వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-25కు ప్రొ.డా.కళ్యాణ్ చక్రవర్తి ఎంపిక



**హైదరాబాద్, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇంగ్లీష్ భాషలో గత 30 ఏళ్లుగా సీనియర్ లెక్చరర్ గా బహదూర్ పురాలోని కులికుతుబ్ షా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రొ.డా.కళ్యాణ్ చక్రవర్తి ఎంపిక చేసామని టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. డా.కళ్యాణ చక్రవర్తి ఎంఏ, పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీలో ఆంగ్లభాషలో పట్టా పొందారు. ఎన్.సీ.సీ ఆఫీసర్ గా, ఫిసికల్ డైరెక్టర్గా ఎన్నో సేవలు అందిస్తూ బెస్ట్ ఎన్.సీ.సీ ఆఫీసర్ అవార్డు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఈనెల అక్టోబర్ ఆరవ తేదీ సోమవారం మాసాబ్ ట్యాంక్ లోని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఛాంబర్ లో ఈ అవార్డులు ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ ప్రొ.శ్రీరామ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువా, జ్ఞాపక, పూలమాల, ప్రశంసా పత్రంతో సన్మానించి అవార్డు ప్రదానం చేస్తారన్నారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా దసరా మహోత్సవాలు

**- బాణాసంచా కాల్చి రావణాసురుని బొమ్మను దహనం చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** దసరా పర్వదిన శుభసందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద గురువారం రాత్రి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ దసరా మహోత్సవానికి శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు పూజ చేసి, బాణసంచా కాల్చి, రావణాసురుని బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ మాట్లాడుతూ ఈ విజయదశమి మీకు కొత్త విజయాలు, ఆనందాలు, ప్రేమలు, ఉత్సాహం తీసుకురావాలని, ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ ప్రలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా పుణ్యతిథి

జగిత్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం సమీపంలోని గుట్టరాజేశ్వర స్వామి ఆలయ సమీపంలో కొలువై ఉన్న శిరిడి సాయి మందిరంలో బాబా 107




వ పుణ్య తిథి పురస్కరించుకొని బాబాకు భక్తులచే పాలాభిషేకం ఘనంగానిర్వహించారుఈకార్యక్రమంలో ఉదయం నుండే భక్తులు లైన్లో నిలిచి బాబాకు స్వహస్తాలచే పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ పాలుగొన్నారు.

## సరస్వతి దేవాలయం లో ఘనంగా శమి పూజ

జగిత్యాల అర్బన్, అక్టోబర్03, ప్రజాజ్యోతి
జగిత్యాల అర్బన్ గ్రామం నూకపెల్లి కోలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో
విజయదశమి సందర్భంగా ఆయుధ మరియు శమి పూజను



స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ విజయదశమి పురస్కరించుకొని 2025 అక్టోబర్ 02 గురువారం ఉదయం 07.30 లకు అమ్మవారి ప్రత్యేక పూజ అనంతరం ఆయుధ పూజ మరియు శమీ పూజ కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చక్రధర్ రెడ్డి

ముస్తాబాద్ అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి )
హైదరాబాద్ .. టి పి సి సి అధ్యక్షులు .. మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి... దసరా.. శుభాకాంక్షలు తెలిపిన.. కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ కనిమెని చక్రధర్ రెడ్డి



## ద్వారక ఫర్నిచర్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత

తంగళ్ళపల్లి అక్టోబర్ 3(ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో విజయదశమి వేడుకలు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం వారి



ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాగా, గెలిచిన వారికి ద్వారక ఫర్నిచర్ ఆధ్వర్యంలో చేన్నమనేని ప్రశాంత్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్ర చారి,గ్రామస్తులు

## హనుమాన్ భజన మండలి సభ్యుని మృతి

చొప్పదండి, అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి):



చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యుడు పిట్టల పోషాలు శుక్రవారం మరణించారు. ఎక్కడ భజన కార్యక్రమాలు జరిగిన అక్కడ హాజరయ్యి తన వాయిద్యంతో అందరి మన్ననలు పొందేవారు. పోశాలు మృతి పట్ల హనుమాన్ భజన మండలి సభ్యులు దండే లింగన్న, పిట్టల రఘుమోహన్, మంచి కట్ల విట్టల్ , దండే కొమురయ్య, పూదరి లస్మయ్య, పూదరి రాములు, చెట్పల్లి శంకరయ్య సంతాపం వ్యక్తం చేశారు..

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు

ముస్తాబాద్ అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి ) హక్కుల సాధనకై శాంతియుత పోరాటాన్ని బోధించి, ఆచరణలో చూపిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులు. ప్రపంచానికి అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం, అనుసరణీయం. ముస్తాబాద్ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఆ మహనీయుడికి నివాళులర్పించిన.ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి, ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏర్పండి నర్సింహా రెడ్డి, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్, సర్వర్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, మండల కో ఆప్షన్ మెంబర్ అన్వర్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లరాజు,



ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, మాజీ దొరగొల్ల బాలయ్య, కోడే శ్రీనివాస్ మిడిదొడ్డి యాదగిరి, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు

## కల్వచర్లలో బతుకమ్మ మెగా లక్కీ డ్రా

### - విజేతలకు బహుమతులు అందజేత

రామగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) : కల్వచర్లలోని బతుకమ్మ మెగా లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలోని కల్వచర్ల గ్రామంలో మెగా లక్కీ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో, శ్రీ సాయి జ్యువెలర్స్ గోదావరిఖని సహకారంతో బతుకమ్మ సంఖ్యలో మహిళలు పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. లక్కీ డ్రాలో బూరుగు సుమలత, చెలుపూరి సరోజన, గుండా లవణ్య, రాపెల్లి రాధ, కేశెట్టి ఇందిరా, పుయ్యాల కనకమ్మ విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు క్లబ్ గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గ్రామీణ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం అని ప్రశంసించగా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ మహిళల ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉత్సవంగా ఇది నిలిచిపోతుందని తెలిపారు. గ్రామ పెద్దలు, లయన్స్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బహుమతి ప్రధానోత్సవాన్ని విజయవంతం చేసి, అనంతరం అందరూ కలిసి జమ్మి వద్దకు బయలుదేరి దసరా శుభాకాంక్షలు పంచుకున్నారు.

## పూసలలో ఘనంగా దసరా వేడుకలు

సుల్తానాబాద్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం లో విజయదశమి జమ్మి శమీ వేడుకలు లక్ష్మీనారాయణ స్వామి అందరూ కూడా సంతోషంగా ఉ ండాలన్నారు. ఈ పండగ ఎంతో ప్రత్యేకమైనది కాకుండా సబ్బండ వర్ణాల ఐక్యతకు ఊరంతా కలిసి చేసుకునే పండగ దసరా పండగన్నారు. అనంతరం ఒకరినొకరు జమ్మి పెట్టుకొని అలైబలై ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్ గడ్డం శంకర్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్ చొప్పరి సుమన్, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్, మేకల రాజయ్య, కోయ్యడ




దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసి గుర్రాల మల్లేశం మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించిన, విజయానికి సంకేతంగా జరుపుకునే ప్రత్యేకమైన పండగ దసరా పండుగని అన్నారు. ఒక అపురూపమైన ఈ దసరా విజయదశమి మనందరి జీవితాలు సుఖ సంతోషాలు నింపాలని ఆ దుర్గామాత కటక్షంలో, ప్రజలందరూ సుఖసంతోషాలతో మంచి పంటలు పండాలని, అలాగే రైతులందరికి పంటల సమృద్ధిగా పండాలని, ఆడబిడ్డలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మాజీ పద్మాలుగావ వార్డ్ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కంకణాల ఆశాలు, మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఉస్తేం రవి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ రమేష్,చొప్పరి లక్ష్మీరాజం, గుర్రాల కైలాసం, గుర్రాల కిరణ్,గుర్రం కనక భూషణం, జూలూరి రాజమౌళి లక్ష్మీకాంతం, జూలూరి నాగరాజు వడాల శేఖర్, కొలిపాక రమేష్, బండి శ్రీనివాస్, చొప్పరి రాజు, గొల్లపల్లి లక్ష్మీనారాయణ, బండి నరసయ్య, బండి కనకయ్య,బండి సురేష్, పూసాల రాజు, బండి సంపత్, కంకణాల శ్రీనివాస్, పూసాల సంతోష్, జూలూరి సత్యనారాయణ, వైద్య సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..ఖ

## శాలువాతో కాంపెల్లి పోచయ్యకు ఘన సన్మానం

ధర్మారం అక్టోబర్3(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో దసరా నవరాత్రి ఉ త్సవాల సందర్భంగా సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ కు నూతన బల్బులు ఏర్పాటు చేయించిన కాంగ్రెస్ పార్టీ కొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్యను శ్రీ మహాశక్తి ఉ త్సవ కమిటీ ఆధ్వర్యంలో భవాని అమ్మవారి మండపంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.గత కొంత కాలంగా సెంట్రల్ లైటింగ్ సిస్టం లైట్లు పనిచేయకపోవడంతో,ఈ సమస్యను కమిటీ సభ్యులు కాంపెల్లి పోచయ్య దృష్టికి తీసుకెళ్లగా,ఆయన వెంటనే స్పందించారు.ధర్మారం ఎంపీడీవో,గ్రామ ప్రత్యేక అధికారి బనాల ప్రవీణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి మల్లేశంతో మాట్లాడి,వారి సహకారంతో నూతన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ కు లైట్లు



ఏర్పాటు చేయించారు.అధికారులు, గ్రామస్తుల సహకారంతో కేవలం రెండు రోజుల్లోనే ప్రత్యేక చొరవ తీసుకొని లైట్లు ఏర్పాటు చేయించిన కాంపెల్లి పోచయ్యకు శ్రీ మహాశక్తి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఖ

## మృతుని కుటుంబానికి రైస్ అందజేత

ఇల్లందకుంట,అక్టోబర్03( ప్రజాజ్యోతి):
ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ యువజన కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శుక్రవారం పరామర్శించారు. మృతిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి



గల కారణాలను అడిగి తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంగారం మహేష్ మాట్లాడుతూ.. ఇల్లందకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు.

## సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో అన్నదానం....

సుల్తానాబాద్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)
దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం వాసవి మాత దేవాలయం దుర్గామాత శోభయాత్ర... దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి సత్తెమ్మ రామ్మూర్తి దంపతులు... ఆర్యవైశ్య సంఘం నాయకులు సిద్దంశెట్టి హేమ శ్రీ ఆంజనేయులు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. అంతకుముందు దుర్గాదేవి వద్ద. వాసవి మాత దేవాలయంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన



కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కొమురవెల్లి రామ్మూర్తి , సిద్దంశెట్టి ఆంజనేయులు దంపతులు కు ఆర్యవైశ్య సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గురువారం వాసవి మాత దేవాలయంలో శమీ పూజ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా జమ్మి ఆకులు ఒకరికి ఒకరు అందజేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా రావణ దహనం

### హిందువుల ఐక్యతను చాటి చెప్పేందుకే రాంలీల కార్యక్రమం

చొప్పదండి, అక్టోబర్ 3( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండల కేంద్రంలోని రాంలీల మైదానంలో గురువారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన రాంలీల ఉత్సవంలో చిన్నారుల నృత్య ఖ్యందాలచే, కరాటే ప్రదర్శనలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి రామబాణాన్ని సంధించి రావణ దహనం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హనుమాన్, మిరాయి సినిమాల మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి , జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వద్దూరి ఆంజనేయ రాజు హాజరై మాట్లాడుతూ మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అ న్నారు. రాంలీల లాంటి కార్యక్రమాలు హిందు సంస్కృతి, ధర్మాన్ని కాపాడుతూ హిందువుల్లో చైతన్యాన్నిపెంపొందించడానికి తోడ్పడతాయని, ప్రతి హిందువు తన వంతుగా హిందూ ధర్మ రక్షణ కై పాటుపడాలని అన్నారు. అనంతరం రాంలీల మైదానం అంతా మిరుమిట్లు గొలిపే బాణసంచ పేలుళ్ల మధ్య రావణ




దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉ త్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కో-కన్వీనర్ మెలుమురి రమేష్, మాజీ కౌన్సిలర్ లు ఇప్పనపెల్లి విజయలక్ష్మి, చేపూరి హేమ, కొత్తూరి స్వతంత్ర భారత ఉత్సవ సమితి సభ్యులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే లింగన్న, మహేష్, సంగ నరేష్, గుండేటి శివ శంకర్, వెంకటరమణ, నిజానపురం చందు, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయిక్రిష్ణ, ఎండి.ఆసిఫ్, గుర్రం సమీర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, బత్తిని మురళి, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మెలుమురి అశోక్, అర్గవెల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాలు.

### కాలనీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

సత్తుపల్లి అక్టోబర్03(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణంలోని పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాల గురువారం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరిచే అతిపెద్ద పండుగ బతుకమ్మ , విజయదశమి అని కాలనీవాసులు కాలనీలో కొలువైన పోచమ్మ తల్లి



దేవాలయంలో కాలనీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు మా కాలనీ కుటుంబ సభ్యుల పై ఉండాలని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,యూనియన్ ప్రతినిధులు,ఉ ద్యోగులు, కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల.

సత్తుపల్లి అక్టోబర్03(ప్రజా జ్యోతి)

పట్టణం లోని చిన్నంశెట్టి రవి,ప్రమోదిని దంపతుల కుమార్తె రజిత,యశ్వంత్ వారి వివాహము ఇటీవల జరుగగా,గురువారం



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట చల్లగుండ్ల నరసింహారావు,పువ్వల ఉమా, తుమ్మల అభిమానులు ఉన్నారు.

## కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్.

కారేపల్లి, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి:

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ గురువారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో



వేంచేసి ఉన్న కోట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం పూజారులతో వేద ఆశీర్వచనం తీసుకున్నారు.అమ్మవారి దర్శనానంతరం ఆలయ చైర్మన్ పర్స పట్టాభి రామారావు శాలువాతో %మీాజ% తాతా మధుసూదన్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ జడ్పీటీసీ వాంకుడొతు జగన్, సొసైటీ వైస్ ఛైర్మన్ మంగీలాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, జాలా సాంబా, యలమద్ది రవి, దొండేటి అశ్విని కుమార్, చావా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం.

కారేపల్లి,అక్టోబర్ 3, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో జరుగుతున్న కోట మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. ఈ సందర్భంలో అమ్మవారిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో శ్రీ కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు శా లువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దసరా జాతర ప్రాంతీయ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జాతరలో భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. వారి వెంట ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయానికి పోవు దారికి విద్యుత్, స్తంభాలు వితరణ.

### మంద అప్పారావు దంపతులు.

కారేపల్లి, అక్టోబర్3, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామ పరిధిలో వేంచేసి ఉన్న ఉమా సమేత రామలింగేశ్వర స్వామివారి దేవాలయం కలదు. ఈ దేవాలయం గ్రామానికి సుమారు కిలోమీటర్ దూరంలో కలదు. భక్తులు కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి రోజు, శివపార్వతుల కళ్యాణ రోజు శివాలయానికి వెళ్లాలంటే దారి పొడుగుతా చీకటి ఉండటం వల్ల విష సర్పాల కాట్లకు భక్తులు గురి కావాల్సి వస్తుంది, భక్తులు ఇతరత్రా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గమనించిన గేటుగారేపల్లి నివాసి రైతు మంద అప్పారావు సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో సొంత ఖర్చులతో 18 కరెంటు స్తంభాలు, ఆ స్తంభాలకి వైర్లు, ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయించారు. గురువారం సాయంత్రం గ్రామస్తుల ఆధ్వర్యంలో విద్యుత్తు సరఫరా ఇచ్చి బలుపులను వెలిగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు మాట్లాడుతూ రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి శివాలయం కి వెళ్ళే దారి పొడుగుతా విద్యుత్తు సదుపాయం కల్పించిన మందప్పారావు కుటుంబాన్ని ఆ శివపార్వతులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా దీ వించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత మందప్పారావు, సాయిని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, మూడు శ్రీను, సాయిని తిరుపతిరావు, గ్రామస్తులు, భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలు నేటి యువతకు అవసరం

### - గ్రంథ పాలకుడు ఆర్ నాగన్న

టేకులపల్లి,అక్టోబర్03,ప్రజాజ్యోతి:

జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధాంతాలు నేటి యువతకు అవసరమని గ్రంథ పాలడు ఆర్. నాగన్న అన్నారు.
టేకులపల్లి గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథ పాలకుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు.గాంధీజీ చిత్ర పటానికి పూలు పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి,అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అని ఆయన పేర్కొన్నారు.
ఆ మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలన్నారు. అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత దేశం సాకారం అవుతుందని ఆయన పేర్కొన్నారు.
ఆత్మాభిమానం,ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు.మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. స్వతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాలు పాత్ర చాలా అమోఘమైనది. కరపత్రాలు ముద్రించి గ్రంథాలయంలో ఉంచడం




పోరాటానికి, ఉద్యమానికి నాంది పలకడం జరిగింది అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ రాధాకృష్ణ,ఏపూరి వెంకన్న,బానోత్ కృష్ణ,వేణు,వాసు,తేజవత్ బాలు, బోడ వీర తదితరులు పాల్గొన్నారు.రిని ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు శా లువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దసరా జాతర ప్రాంతీయ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జాతరలో భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. వారి వెంట ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళులు.

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 03,ప్రజా జ్యోతి:

పాల్వంచ పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ,దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతుల సందర్భంగా గురువారం ఘన నివాళులర్పించారు.స్థానిక మార్కెట్లోని విగ్రహాలకు పూలమాలలు సమర్పించి పలువురు ప్రముఖులు,సంఘ ప్రతినిధులు వారి సేవలను స్మరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ %-% "గాంధీజీ అనుసరించిన అహింస మార్గమే మనందరికీ శ్రీరామ రక్ష.ఆయన చూపిన మార్గం జాతి ఐక్యతకు, సమాజ శ్రేయస్సుకు దోహదపడుతోంది.అందరూ ఆ మహనీయుని ప్రబోధాలను పాటించాలి" అన్నారు.
అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన "జై జవాన్ %-% జై కిసాన్" నినాదం దేశానికి సంస్కరణలు తెచ్చిందని,ఆయన బోధనలు మనందరికీ మార్గదర్శకంగా నిలవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో జాలే జానకి రెడ్డి, ఎస్.వి.రామానుజాచార్యులు (బ్యాంక్ ఆచార్యులు),నల్లమల్ల వేణు,సముద్రాల వెంకటేశ్వర్లు, ఎర్రం శెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న,ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు,కోట వెంకటరమణ, లింగ రమేష్,శనగ రామచందర్, బండి అంజయ్య,సునీల్ అగర్వాల్, పరమేశ్వరి వేణు,కొప్పరపు నగేష్, పండ్లకొట్టు శివ,హమాలీ సంఘం అధ్యక్షులు మీసా లింగయ్య,వర్తక సంఘం ప్రముఖులు,రిక్షా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీఎం12: చిత్రపతిశివాజీ మహారాజ్ చిత్రపటంకు పూలమాల వేస్తున్న దృశ్యం

### ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ వేడుకలు

భద్రాచలం, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి:

భద్రాచలంలోని సుభాష్ నగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్




చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కాలనీపెద్దలు కావూరి గోపి, కావూరి ప్రభాకర్కుమార్లు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం అనునిత్యం పోరాడుతున్న ఆర్ఎస్ఎస్ సేవలు భవిష్యత్తు తరాలుకు గుర్తుండేలా యువత అంతా వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, చింటూ, ప్రసాద్సాయి, సురేష్ పాల్గొన్నారు.

## బీసీఎం014 గాంధీ చిత్రపటంకు నివాళ్లర్పిస్తున్న దృశ్యం

### ఐటీడీఏలో గాంధీ జయంతి వేడుకలు

భద్రాచలం, అక్టోబరు 9, ప్రజా జ్యోతి:

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో గురువారం గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎస్టీసీ రవీంద్రనాథ్ గాంధీ చిత్రపటంకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీషు పునాదులు కదిలించేందుకు ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించడంతో ఆంగ్లేయులు దిగిరాక తప్పలేదని, అణిచివేతను



ఎదుర్కొనేందుకు సత్యాగ్రహాన్ని ఆయుధంగా రూపొందించారని అన్నారు. గాంధీ ఆశయాలు నేడు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని వాటిని కిందిస్థాయి ప్రజలకు అందేలా మనందరం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజరు అదినారాయణ, డీటీఎల్ ఆర్ వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, చలపతి, రమణమూర్తి, మోహన్, జోగారావు, వీరయ్య, చంటి, పవన్, గణేష్ పాల్గొన్నారు.

## వాహన పూజ కార్యక్రమాలు లక్ష్మీ కన్స్ ట్రక్షన్స్ అధినేత వట్టికొండ శ్రీనివాసరావు దంపతులు..

తల్లాడ, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్):

లివిజయదశమి పండుగను పురస్కరించుకొని లక్ష్మీ కన్స్ ట్రక్షన్స్ అధినేత వట్టికొండ శ్రీనివాసరావు దంపతులు గురువారం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా తల్లాడ





మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన తాడిపత్రిలోని గుత్తి గ్రామంలో వాహన పూజతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సతీసమేతంగా నిర్వహించి పూజలు చేశారు. అనంతరం కూలీలకు లేబర్ లకు దసరా పర్వదినం సందర్భంగా నగదును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పండుగను ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కన్స్ట్రక్షన్స్ కూలీలతో ఆప్యాయంగా గడిపి వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ నిండుగా ఉండాలని వారు కోరారు.

## ఆటోను ఢీకొన్న కారు.

### ఇద్దరికీ తీవ్ర గాయాలు.

కారేపల్లి అక్టోబర్ 3, ప్రజా జ్యోతి :

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రాంతంలో బుధవారం సాయంత్రం కారేపల్లి నుండి క్రాస్ రోడ్డు వెళుతున్న ఆటోను క్రాస్ రోడ్ నుండి కారేపల్లి వెళుతున్న కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి టేకులపల్లి మండలం కోయగూడెం నుండి క్రాస్ రోడ్డుకు వెళుతున్న ఆటోను క్రాస్ రోడ్డు నుండి వస్తున్న కారు ఢీకొనడంతో అదుపుతప్పిన ఆటో రహదారిపై నడిచే పాదచారులపై దూసుకెళ్లి పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆటో నడిపే డ్రైవరు బానోతు సురేందర్ తోపాటు రోడ్డు పక్కన వెళుతున్న చర్చి కాలనీకి చెందిన కుసుమూరి కాంతమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికులు 102 వాహనం ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## దండు సారయ్య కు యాక్టీవా బహుకరణ

ఇల్లందు, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:

పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డుకు చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి)కు దసరా పండుగను



పురస్కరించుకొని ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ యాక్టీవా ద్విచక్ర వాహనాన్ని స్థానిక పింగళి హెూండా షో రూమ్ లో బహుకరించారు. గత కొన్ని ఏళ్ళ నుంచి శివశక్తి దండు సారయ్యకు ద్విచక్ర వాహనం లేకపోవడం వల్ల దసరా పండుగ రోజున యాక్టీవా బహుకరించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి ) రాజకీయాల్లో రాణించాలని కోరారు. అదేవిదంగా తనకు దసరా పండుగ రోజున యాక్టీవా ద్విచక్ర వాహనాన్ని బహుకరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, మేకల నగేష్, రాజేందర్, పింగళి హెూండా నిర్వాహకులు పింగళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## బీసీఎం 18 రామాలయంలో పొగడ చెట్టు వద్ద భక్త శబరి మాత విగ్రహం

7న భద్రాద్రిలో శబరి స్మృతి యాత్ర గిరిజనుల రాక దేవస్థానం అధ్వర్యంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సుల ఏర్పాటు.
భారీ సంఖ్యలో గిరిజనులతో భద్రగిరి ప్రదిక్షణ భద్రాచలం, అక్టోబరు 3 భద్రాచలంలో ఈ నెల7న ఆశ్వీయుజ పూర్ణిమ సందర్భంగా గిరిజన ఉత్సవమైన శబరి స్మృతి యాత్రను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఏపీలోని చింతూరు, వీఆరపురం, కూనవరం, తెలంగాణలోని అశ్వారావుపేట, చర్ల, దుమ్ముగూడెం మండలాల నుంచి అధిక సంఖ్యలో గిరిజనులను తీసుకొచ్చేందుకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులతో పాటు వారి రాకపోకలను పర్యవేక్షించేందుకు దేవస్థానం తరపున బాధ్యులను దేవస్థానం ఈవో కె.దామోదర్రావు నియమిస్తున్నారు. స్మృతియాత్ర రోజున గిరిజన భక్తుల సమక్షంలో వారి చేతుల మీదుగా ఫల, పుష్పాదులతో అర్చనలు, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. అలాగే 7న ఉదయం శబరి చిత్రపటంతో భద్రగిరి ప్రదిక్షణ, దమ్మక్క విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, ఆలయంలో స్వామివారికి గిరిజనుల సమక్షంలో కల్యాణం, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే గిరిజనులకు అవసరమైన వసతి, భోజన, అల్పాహార సదుపాయాలను దేవస్థానం ఏర్పాటు చేయనుంది.

# విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

మొదటిపేజీ తరువాయి..

లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్




విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్స్, ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు. అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే. విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ నిబంధనలు ఏమేరకు అమలుచేస్తున్నారనే అంశాన్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను సమీక్షించి తెలుసుకొంటుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ లబ్దిని రెండేళ్లపాటు ఆపేస్తారు.

# రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

మొదటిపేజీ తరువాయి..

తలొగ్గకూడదని చెప్పా రు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా



చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..

హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

**రంగలీల మైదానంలో 66 అడుగుల రావణ ప్రతిమ దహనం**

**ఆకట్టుకున్న బాణాసంచా వెలుగులు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**వేలాదిగా వచ్చిన ప్రజలతో కిక్కిరిసిన రంగలీలా మైదానం**



వరంగల్ సిటీ, అక్టోబర్03 (ప్రజాజ్యోతి): వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన రావణ వధ దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో రంగలీల మైదానం నిండిపోయింది. మైసూరు తర్వాత దేశంలోనే అత్యంత వైభవోపేతంగా రంగలీల మైదానంలో రావణ వధ ఉత్సవం జరుగుతుంది. ఈ వేడుకకు చుట్టుపక్కల జిల్లాల నుండి సైతం భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి, రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 66 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ఆ ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరీమాబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు,



వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం జమ్మి పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు. వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు. చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. రంగలీలా మైదానంలో భక్తుల



సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి, నగర మేయర్ తో కలసి రంగశాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ఆప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ వేడుకలు

## రావణ ప్రతిమకు నిప్పంటించిన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

వరంగల్ సిటీ, అక్టోబరు 03(ప్రజాజ్యోతి): రావణవద ఉత్సవాన్ని రాష్ట్రంలో ఉర్సు రంగలీల మైదానం తర్వాత పెద్దఎత్తున రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర



అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. గురువారం విజయదశమి రోజున సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు కరుణాకర్ బృందంతో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణాసంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడు సీతను అపహరించి చేస్తున్న ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుడిని సంహరించారని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. రంగసాయిపేటలో ఇంత పెద్ద ఎత్తున రావణవద కార్యక్రమాన్ని గత 41 సంవత్సరములుగా



నిర్వహిస్తున్నందుకు ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సంవత్సరం కొత్తగా ఎల్ఈడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ స్థానిక పెద్దలందరి సహకారంతో ఈ రావణవద కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర డిపార్ట్మెంట్ల ద్వారా అన్ని ఏర్పాట్లు చేయించినందులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ముందు ముందు కూడా ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు మంతెన సునీత, మీసాల ప్రకాష్, దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, మడుపోజు రామ్మూర్తి, శంకేసి వెంకటేశ్వర్లు, భక్కి వంశీ, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, ఏలుగు అశోక్, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునూరి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇక వెంటనే చెక్ క్లియరెన్స్

మొదటిపేజీ తరువాయి..

చెక్కు క్లియర్ అవ్వాలంటే ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇకపై ఈ సమయం గణనీయంగా తగ్గనుంది. అక్టోబర్ 4 నుంచి కొన్ని గంటల్లోనే చెక్కు క్లియర్ కానుంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు శనివారం నుంచి దీన్ని అమలు చేయనున్నాయి. చెక్కులు క్లియర్ చేయడానికి అయ్యే సమయాన్ని గంటల వ్యవధిలోకి తగ్గించేందుకు ఆర్‌బీఐ కంటిన్యూస్ క్లియరింగ్ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో చెక్కు సమర్పించిన గంటల వ్యవధిలోనే క్లియర్ అవుతుంది. ఈ విధానంలో వ్యాపార వేళల్లో చెక్కుల స్కానింగ్, సమర్పణ, క్లియరింగ్ అనేవి నిరంతరాయంగా సాగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు చెక్కులు సమర్పించవచ్చు. సాయంత్రం 7 గంటల్లోపు క్లియర్ అవుతాయి. అంటే చెక్కు ఉదయం డిపాజిట్ చేస్తే అదే రోజు సాయంత్రానికల్లా నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ అయిపోతుంది. సంబంధిత చెక్కును ఆమోదించడమో, తిరస్కరించడమో ఏదైనా సరే సాయంత్రం ఏడుకల్లా జరిగిపోవాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. మొత్తం రెండు దశల్లో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేజ్-1లో భాగంగా సాయంత్రం 7 గంటల్లోపు గడువు నిర్దేశిరచగా.. ఫేజ్-2లో కేవలం మూడు గంటల్లోనే చెక్కు క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో దశ ప్రారంభమవుతుంది. అంటే బ్యాంకు పనివేళల్లో ఎప్పుడు చెక్కు సమర్పించినా మూడు గంటల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. అంటే ఉదయం 10 గంటలకు చెక్కు సమర్పిస్తే మధ్యాహ్నం ఒంటిగంటకల్లా దాన్ని బ్యాంకులు క్లియర్ చేయాల్సి ఉంటుందన్నమాట. దీనికోసం మునుపటిలా రోజులతరబడి వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.

## అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్‌వోబి

హైదరాబాద్,అక్టోబర్3(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్‌ఓబీ కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ ప్రయాణికులకు ఊరట లభించింది.

## యంగ్ ఇండియా స్కూల్‌లో అడ్మిషన్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రణాళికను రూపొందించింది. ఇక్కడ చదువుతో పాటు క్రీడలు, విలువలతో కూడిన బోధన, నైపుణ్యాల అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విద్యాసంస్థలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, క్రీడలు, కో-కరిక్యులర్ కార్యకలాపాలలో కూడా ప్రతిభ చూపే అవకాశాన్ని పొందుతారు. పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడం, క్రమశిక్షణను అలవరచడం, సమాజంపై బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడం స్కూల్ ప్రధాన లక్ష్యం. అదేవిధంగా, నాయకత్వ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేలా బోధన వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఈ స్కూల్‌లో అకడమిక్ ప్రోగ్రాంలతో పాటు స్పోర్ట్స్ మరియు ఇతర కార్యకలాపాలను సమన్వయంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక బోధన పద్ధతులు, విలువల ఆధారిత విద్యా విధానంతో విద్యార్థులు సమగ్ర అభివృద్ధి చెందేలా స్కూల్ ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. తమ పిల్లలకు మంచి విద్యా వాతావరణం కల్పించాలని కోరుకునే తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా 9059196161 నంబర్‌ను సంప్రదించవచ్చు. మొత్తం మీద, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థుల చదువుతో పాటు వారి నైపుణ్యాలు, వ్యక్తిత్వం, విలువలను అభివృద్ధి చేస్తూ భవిష్యత్తులో సమాజానికి ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోంది.


Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967